www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఆదిలాబాద్
20
ఆదివారం 20 ఆగస్టు 2017



పకడ్బందీ దర్యాప్తుతోనే నేరస్తులకు శిక్ష

- పోలీసు కేసుల్లో ఫిర్యాదు తీసుకున్నప్పటి నుంచి కోర్టులో ఛార్జిషీట్ నమోదు చేసే వరకు పక్కాగా వ్యవహరించాలి
- ఘటనా స్థలాన్ని పోలీసులు ఒకటికి రెండుసార్లు పరిశీలించాలి
- జిల్లాస్థాయి సెమినార్‌లో వరంగల్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.దుర్గాజీ

3



మాట్లాడుతున్న వరంగల్ అదనపు పీపీ దుర్గాజీ

- మూడేళ్లుగా నిలిచిపోయిన జడ్పీ నిధులు
- నామమాత్రంగా సాధారణ నిధుల కేటాయింపు
- నిధుల లేమితో పల్లె పర్యటనలకు నేతలు దూరం
- నిలిచిపోతున్న అభివృద్ధి పనులు
- హామీలను నెరవేర్చక ముఖం చాటేస్తున్న జడ్పీటీసీలు
- స్పందించకుంటే మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధమని హెచ్చరిక
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీవ్ర అసంతృప్తి

ఖజానా ఖాళీ!



8



జిల్లా పరిషత్ ఖజానా.. నిధుల లేమితో నిర్వీర్యమవుతోంది. గ్రామాల అభివృద్ధిలో కీలక భూమిక పోషించే జడ్పీకి సంబంధించిన నిధులు గత మూడేళ్లుగా నిలిచిపోయాయి. ఉమ్మడి జిల్లా జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం కేటాయించే తలసరి నిధులు కూడా సక్రమంగా అందడం లేదు. అంతేకాకుండా ప్రతియేడూ మూడు నెలలకోసారి కేటాయించాల్సిన సాధారణ నిధులను కూడా ప్రభుత్వం నామమాత్రంగానే విడుదల చేస్తోంది. దీంతో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి. ఫలితంగా, నిధుల లేమితో జడ్పీటీసీలు సైతం పల్లెల్లో ముఖం చూపలేకపోతున్నారు. ఎన్నికల హామీలను నెరవేర్చలేక ప్రజల వద్ద నీళ్లు మింగాల్సిన పరిస్థితి వారిది. కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్పందించకుంటే మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధమంటున్నారు.

(ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్)

రేపే పోలాల అమావాస్య

- పోలాల పండుగకు సిద్ధమవుతున్న రైతులు
- కాడెద్దులకు పూజలు
- గిరిజన గూడేల్లో ప్రత్యేక వేడుకలు
- మార్కెట్లో అమ్మకానికి సిద్ధంగా పశువుల అలంకరణ సామగ్రి



మార్కెట్లో పశువుల అలంకరణ సామగ్రి

9

వాన వాన వందనం..



- జిల్లాలో కురిసిన భారీ వర్షం
- అత్యధికంగా ఉట్నూర్‌లో 29 మి.మీ వర్షపాతం నమోదు

ఎన్నాళ్లకెన్నాళ్లకు.. అలసిన రైతులు, వాడుముఖం పట్టిన పంటలు, నెర్రెలు బారిన పొలాలు, తాగునీటి వనరుల పరిస్థితి ఎలా అనుకుంటున్న సమయంలో వరుణుడు కరుణించాడు. శనివారం జిల్లాలో భారీ వర్షం కురవడంతో వాన వాన వందనం అంటూ.. ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు

లోపలి పేజీల్లో.. 9

3

ఇద్దరు రైతుల ఉసురు తీసిన అప్పులు

అప్పుల బాధతో మనస్తాపం చెంది జిల్లాలోని ఇద్దరు రైతులు శనివారం బలవన్మరణాలకు పాల్పడ్డారు. తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామానికి చెందిన మొట్టె మల్లయ్య(50) అనే రైతు తన ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరేసుకోగా, తాంసి మండల కేంద్రానికి చెందిన బట్టు చిన్నరాజన్న(33) అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

ఇంటర్వ్యూ I.N.T.E.R.V.I.E.W

జాతీయ సార్వత్రిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- పురుషోత్తం నాయక్, మంచిర్యాల జిల్లా సాక్షరభారత్ ఇన్‌చార్జి



శ్రీరాంపూర్ : ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ద్వారా చదవడం, రాయడం నేర్చుకున్న వారికి ఆదివారం జాతీయ సార్వత్రిక పరీక్ష (ఎన్ఐఓఎస్) నిర్వహించనున్నామని మంచిర్యాల జిల్లా సాక్షరభారత్ ఇన్‌చార్జి పురుషోత్తంనాయక్ పేర్కొన్నారు. ఈ పరీక్షకు 50వేల మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. జాతీయ సార్వత్రిక పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మంచిర్యాల జిల్లా సాక్షరభారత్ ఇన్‌చార్జి పురుషోత్తంనాయక్ పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : ఎన్ఐఓఎస్ పరీక్షలకు ఎన్ని కేంద్రాలు ఏర్పాటు చేశారు?

అధికారి : జిల్లాలోని 18మండలాల్లో 220 గ్రామ పంచాయతీల్లో 420 కేంద్రాలను ఏర్పాటు చేశాం. పరీక్ష నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.

ఆంధ్రజ్యోతి : ఎన్ఐఓఎస్ పరీక్షకు అర్హతలేమిటి?

అధికారి : ఐకేపీ చదువు, ఉపాధి చదువు, అంగన్‌వాడీ, సాక్షరభారత్, అమ్మనాన్నలకు చదువు కార్యక్రమాల ద్వారా చదువు నేర్చుకున్న నూతన అక్షరాస్యులు ఈ పరీక్షలో పాల్గొనవచ్చు. చదువు మధ్యలో మానేసిన వారు హాజరు కావచ్చు. గత ఎన్ఐఓఎస్ పరీక్షల్లో సీ గ్రేడ్ సాధించిన వారు ఈ పరీక్ష రాయవచ్చు. ఈ పరీక్షల్లో పాసైన వారిని అక్షరాస్యులుగా గుర్తించి సర్టిఫికెట్ అందజేస్తారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహిస్తారు. ఉదయం నుంచి సాయంత్రం లోగా తీరిక సమయంలో మూడు గంటల పాటు పరీక్షకు హాజరు కావచ్చు.

ఆంధ్రజ్యోతి : ఎన్ఐఓఎస్ పరీక్ష విధానం ఎలా ఉంటుంది?

అధికారి : ఎన్ఐఓఎస్ పరీక్ష చాలా సులువైంది. రాయడం, చదవడం, చిన్నచిన్న లెక్కలు చేయడంలో కొన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి. ఈ పరీక్షలో ఫెయిల్ కావడం ఉండదు. పరీక్షలో వచ్చిన మార్కులను బట్టి ఏ, బీ, సీ గ్రేడ్‌కు చెందిన వారుగా నిర్ణయిస్తారు. పరీక్ష రాసిన వారందరికి సర్టిఫికెట్ ఇస్తారు. ఆ సర్టిఫికెట్‌లో వచ్చిన గ్రేడ్ రాస్తారు. ఏ అంటే ఉత్తమం, బీ గ్రేడ్ సంతృప్తికరం, సీ గ్రేడ్ వస్తే మళ్ళీ ప్రయత్నించండి అని అర్థం. సీ గ్రేడ్ వచ్చిన వారు మళ్లీ పరీక్షకు హాజరై ఉత్తమ గ్రేడ్‌లు తెచ్చుకునేందుకు ప్రయత్నించవచ్చు.

ఆంధ్రజ్యోతి : ఎన్ఐఓఎస్ పరీక్షకు ఎంత మంది హాజరవుతున్నారు?

అధికారి : మంచిర్యాల జిల్లాలోని 14మండలాల్లో 50 వేల మంది నూతన అక్షరాస్యులు గతంలో సీగ్రేడ్ వచ్చిన వారిని ఈ పరీక్ష రాయించేందుకు కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ నిర్ణయించారు. జన్నారం మండలంలో 4522 మంది, దండేపల్లిలో 4800, లక్షెట్టిపేటలో 4047, మంచిర్యాల మండలంలో 3809, జైపూర్‌లో 5424, చెన్నూర్‌లో 4047, కోటపల్లిలో 4847, వేమనపల్లి 2619, నెన్నెల 3256, బెల్లంపల్లిలో 2680, కాసిపేటలో 2570, మందమర్రిలో 1904, తాండూర్‌లో 1666, భీమినిలో 3809మందిని లక్ష్యంగా పెట్టుకుని పరీక్షలు నిర్వహించనున్నాం.

ఆంధ్రజ్యోతి : పై చదువుల కోసం ఎన్ఐఓఎస్ సర్టిఫికెట్లు చెల్లుతాయా?

అధికారి : ఎన్ఐఓఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారి సర్టిఫికెట్లు పై చదువులు చదివేందుకు ఉపయోగపడతాయి. ఓపెన్ 10 తరగతి పరీక్ష రాసే అవకాశం ఉంది.

కాడెద్దుల పండుగ..

● అన్నదాతతో పెనవేసుకున్న బంధం

● పల్లెపల్లెలో పండుగ వాతావరణం ● రేపు పొలాల అమావాస్య

నస్పూర్ : రైతన్నల జీవితమంతా ప్రకృతితోనే పెనవేసుకుని ఉంటుంది. ప్రకృతితో పాటు పశుపక్ష్యాదులపై ఆధారపడి సాగులో సాయపడిన వాటన్నింటిపై ప్రేమ పెంచుకుంటాడు. పంటల సాగులో సాయం చేసినవారిని దేవుడిగా పూజించడం అన్నదాత అనురాగానికి నిదర్శనం. అందుకే నేల తల్లిని భూమాతగా, వర్షాన్ని వరుణదేవుడిగా కొలుస్తాడు. పంచ భూతాలతో పాటు పంటల సాగులో నిరంతరం తోడుగా నిలిచిన కాడెద్దులను నందీశ్వరులుగా భావించి పూజలు చేయడం రైతన్నల ప్రత్యేకత. పల్లెసీమల అస్థిత్వాన్ని, సంస్కృతీసంప్రదాయాలను కాపాడి భావితరాలకు విడమరిచి చెప్పే పద్ధతిని ఎల్లప్పుడు రైతన్న పాటిస్తూ వస్తున్నాడు. ఆరుగాలం శ్రమించే రైతన్నకు బాసటగా నిలిచే ఎద్దుల జతలకు ప్రత్యేక పూజలు చేస్తారు. శ్రావణ మాసంలో చివరి పండుగ పొలాల అమావాస్యను ప్రజలు ఈనెల 21న కోలాహలంగా జరుపుకోనున్నారు. దీనిని శ్రావణ మాసంలో బహుళ పక్ష అమావాస్య నాడు ఆచరిస్తారు. పాడిపశువులను అందంగా అలంకరించి పూజలు చేయడం, గ్రామాల్లో ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించడం, గ్రామంలో ఊరేగింపులు నిర్వహించడంతో ఎద్దుల పండుగను ఘనంగా నిర్వహిస్తారు.



ఎద్దులను అందంగా ముస్తాబు చేస్తున్న రైతులు (ఫైల్)

● **బసవన్నల అలంకారం..**

పండుగ రోజుల్లో బసవన్నలను రంగురంగుల అలంకరణతో ముస్తాబు చేస్తారు. ఈ విధంగా పశువులతో తమకున్న అనుబంధాన్ని రైతులు చాటుకుంటారు. తెలంగాణ పల్లెపల్లెనా వేడుకగా సాగే పొలాల అమావాస్యను భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. తెల్లవారుజామున ఇంటి గుమ్మలకు మామిడి తోరణాలు కట్టి, ఎద్దులు, పశువులకు స్నానం చేయించి పూజ విధానాన్ని మొదలుపెడుతారు. పూజలో పుల్లగంద(కంద)ను వినియోగిస్తారు. పుల్లగంద మాదిరిగా తమ వ్యవసాయం, సంతతి వృద్ధి చెందాలని ప్రత్యేక పూజల్లో వేడుకుంటారు. అమావాస్యకు ముందురోజున ఎడ్ల జతలను పసుపు, కుంకుమలతో అలంకరించి మంగళహారతులతో పూజలు చేయడం, మరుసటి రోజున మట్టితో ఎద్దులను తయారుచేసి పూజలు చేస్తారు. అలంకరించిన ఎద్దులను గ్రామాల్లోని హనుమాన్ దేవాలయం వద్ద తీసుకెళ్ళి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించడం, వెంట తెచ్చిన పిండివంటలు, నైవేద్యాన్ని ఎద్దులకు పెడుతారు. ఎద్దులను అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తారు. పండుగ రోజున ఎద్దులకు పూజలు చేస్తే పాడి పంటలు సమృద్ధిగా ఉంటాయని రైతుల నమ్మకం. వ్యవసాయానికి ఆయువుపట్టుగా నిలిచే ఎద్దులు తమకు కష్టనష్టాల్లో తోడునీడగా ఉంటాయని అన్నదాతలు ఈ పండగ రోజున పూజలు చేస్తారు. కొందరు రైతులు పండుగ రోజు ఉపవాస దీక్షను పాటిస్తారు.



పూజకు ఉపయోగించే (పుల్లగంద) కంద మొక్క

● **పొలాల అమావాస్య విశిష్టత..**

శ్రావణ మాసంలో చివరి పండుగ పొలాల అమావాస్య, ఈనెల 21న సోమవారం రోజున జరిగే పొలాల అమావాస్యకు విశేష ప్రాధాన్యం ఉంది. వ్రతాల మాసంగా ప్రసిద్ధి చెందిన శ్రావణ మాసంలో పాటించే వ్రతాల్లో 'పొలాల అమావాస్య వ్రతం' ఒకటి. ఈ వ్రతాన్ని ఆచరించడం వలన పిల్లలకు 'అపమృత్యుభయం' తొలగిపోయి ఆయు రార్యోగాలతో వర్ధిల్లుతారని విశ్వాసం.

పార్వతీదేవి అష్టోత్తరం చదవాలి..

- కుమారయ్య, పూజారి, మంచిర్యాల



ఆనవాయితీ ప్రకారం పూజా విధానంలో పార్వతీదేవి అష్టోత్తరం చదువుతుండాలి. పూజ ముగిసిన తర్వాత మహిళలు పసుపు పూసిన దారానికి పసుపుకొమ్ము కట్టి తయారుచేసిన తోరణాన్ని తీసుకుని పోలేరమ్మకు సమర్పించి, మిగిలిన తోరణాలను పిల్లల మెడలో వేయాలి. పెరుగన్నం నైవేద్యంగా సమర్పించి దానినే ప్రసాదం స్వీకరించి వ్రతాన్ని ముగించాలి.

భక్తిశ్రద్ధలతో పండుగ..

- వంశీకృష్ణ శర్మ, పూజారి, నస్పూర్ కాలనీ



పోలేరమ్మ గ్రామదేవత. ప్రతి గ్రామం, పట్టణాల పొలిమేరల్లో పోలేరమ్మ ఆలయాలు ఉండడం, మరికొన్ని ప్రాంతాల్లో బహిరంగంగా కొలువుదీరి పూజలందుకుంటోంది. సంతానం లేని వారికి పోలేరమ్మ సంతానాన్ని ప్రసాదిస్తుంది. సంతానం కలిగిన వారిని చల్లగా చూస్తుందని విశ్వాసం. అలాంటి పోలేరమ్మ దేవతను ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించాలి.

ఆధ్యాత్మికం

గృహాల్లో నిత్య పూజలు చేయడం శ్రేష్ఠం

గూడెం (దండేపల్లి) : నివాసం ఉంటున్న గృహాల్లో నిత్యం పూజలు చేయడం శ్రేష్ఠం. మనం ఏర్పాటు చేసుకున్న దేవతమూర్తులకు, చిత్రపటాలకు రోజు పూజ చేయడం శుభప్రదం. యజమాని అందుబాటులో లేక పోతే యజమానురాలు , ఆతర్వాత వారు చేయవచ్చు. దేవతామూర్తులకు నిత్యం అభిషేకం, అర్చన నిర్వహించాలి. ఒక శివలింగానికి తప్ప మిగతా మూర్తులకు వస్త్రాలు కట్టాలి. మన వంశానికి , ఇంటికి ఉండే కులదేవతలను ఆరాధించాలి. అభిషేకం, అర్చనలు, స్తోత్రధ్యానాదులతో పూజిస్తే మన ఆత్మ శక్తివంతం అవుతుంది. పూజ అనంతరం తప్పని సరిగా కొబ్బరికాయ, ఎదైనా పండు, బెల్లం, ఖండ చక్కర, పంచదార, ఈ ఐదింటిలో ఏదో ఒకటి దేవతమూర్తులకు నైవేద్యంగా సమర్పించాలి.

● **నిత్య పూజతో సకల శుభాలు...**

- సంతోష్‌కుమార్‌శర్మ, పురోతులు, ద్వారక

నిత్య పూజలతో సకల శుభాలు కలుగుతాయి. బ్రాహ్మణుడైతే విధిగా సంధ్యావందనం చేయాలి. ఇంట్లో దోషాలు పోవాలంటే మొదలు మన మనస్సులో దోషాలను తొలగించుకోవాలి. నోటితో ఎప్పుడు అశుభం పలుకరాదు. అలాగే వివిధ పూజలతో పాటు దేవీభాగవతంలోని 12వ స్కందమైన మణిద్వీప వర్ణనను పారాయణం చేయాలి. అర్చకులు, పురోహితులు సూచించిన ప్రకారం ఆయా సందర్భాల్లో జప హోమ తర్పణాదులు, అభిషేక పూజలు చేపట్టాలి. ఎక్కడ ఉన్నా ఉపదేశిత మంత్ర, పారాయణాదులను మరువరాదు.



Employee Voice

ఉద్యోగి వాయిస్

పదో పీఆర్సీ ప్రకారం వేతనాలు చెల్లించాలి

- బోనగిరి పద్మ, రెండో ఏఎన్ఎం, పీహెచ్‌సీ కుందారం



మంచిర్యాల టౌన్ : జిల్లాలో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంలకు పదో పీఆర్సీ ప్రకారం వేతనాలు చెల్లించాలి. రూ. 12,650లతో కుటుంబం గడవలేని పరిస్థితులు నెలకొన్నాయి. రెగ్యులర్ ఏఎన్ఎంలతో సమానంగా విధులు నిర్వహిస్తున్నా సరియైనవేతనాలు చెల్లించడం లేదు. జిల్లాలో రెండో ఏఎన్ఎంలకు యూనిఫాంలు కూడా లేవు. మెటర్నిటీ సెలవుల మంజూరు లేదు. నెలలో ఒకే ఒక్క సెలవు ఇస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం లేక జిల్లాలోని 200 మంది ఏఎన్ఎంలు ఆందోళన చెందుతున్నారు. 10 సంవత్సరాలుగా పనిచేస్తున్నా మా సమస్యలు పరిష్కరించడంలేదు. కనీసం టీఏ, డీఏలతోపాటు ఎలాంటి అలవెన్సులు మాకు అందవు. నెలసరి వేతనం కూడా సక్రమంగా రాక ఇబ్బందులు పడుతున్నాం. ఐదారు నెలలకోసారి వేతనాలు విడుదల చేస్తున్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ ఇచ్చేందుకు సొంత ఖర్చుతో గ్రామాలకు వెళ్లాల్సి వస్తోంది. సమస్యలపై జిల్లా కలెక్టర్, డీఎంహెచ్‌వో, వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి విన్నవించినా ఫలితంలేదు. ప్రభుత్వం తక్షణమే మా సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు చేపడతాం.

కేసుల్లో పకడ్బందీగా వ్యవహరించాలి

● వరంగల్ అదనపు పిపి కె.దుర్గాజీ



సమావేశానికి హాజరైన పీపీలు, న్యాయవాదులు, పోలీసులు

ఆదిలాబాద్‌టౌన్: పోలీస్ కేసుల్లోని నేరస్తులకు శిక్షలు పడే విధంగా దర్యాప్తు చేసే పోలీస్ అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలని వరంగల్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూషన్ కె.దుర్గాజీ పేర్కొన్నారు. శనివారం స్థానిక పోలీస్ సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ అధికారులు పబ్లిక్ ప్రాజిక్యూషన్ అధికారులతో సెమినార్ కార్యక్రమం నిర్వహించి వారికి అవగాహన కల్పించారు. పోలీస్ కేసుల్లో దరఖాస్తు తీసుకున్నప్పటి నుంచి కోర్టులో చార్జిషీట్ నమోదు చేసే వరకు ప్రతీ ఒక్క సాక్షాన్ని పకడ్బందీగా సేకరించాలన్నారు. నేర సంబంధిత వస్తువులు, మారణాయుధాలు తదితర వాటిని పంచుల సమక్షంలో పంచనామా ద్వారా స్వాధీనం చేసుకోవాలన్నారు. ఆలస్యం చేయకుండా వెంటనే ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించి నివేదిక సేకరించాలని సూచించారు. అత్యాచారం కేసులో బాధితురాళ్లను సాక్షాల సేకరణ కోసం మహిళా డాక్టర్ వద్దకు పంపించి వైద్య పరీక్షలు నిర్వహించి వెంటనే సంబంధిత మెజిస్ట్రేట్ కోర్టులో వాంగ్మూలం నమోదు చేసుకోవాలన్నారు. అదే విధంగా న్యాయస్థానంలో పోలీస్ కేసుల్లో ప్రత్యేక నెంబర్ కేటాయిస్తారని ఈ మేరకు న్యాయస్థానంలో పబ్లిక్ ప్రాసిక్యూషన్ వారి సహకారంతో వివరాలు పూర్తిగా అవగాహన చేసుకోని సాక్షులను ప్రవేశ పెట్టాలని అన్నారు. నేర స్థలంలో స్వాధీన చేసుకున్న వస్తువులను జోడించినట్లయితే తప్పకుండా నేరస్తులకు శిక్షలు పడుతాయని వివరించారు. పోలీస్ కేసుల్లో నేరస్తులను చట్టం నుంచి తప్పించుకోకుండా చేసి నేరర హిత సమాజం కోసం పాటు పడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కోర్టు పబ్లిక్‌ప్రాసిక్యూటర్ జి. బాద్రాద్రి, జిల్లా కోర్టు పిపి ముస్కు రమణారెడ్డి, డీఎస్పీ ఎ.లక్ష్మీనారాయణ, అదనపు పీపీలు మృత్యుంజయ, శ్రీరాం, మల్లికార్జున్, సీనియర్ పీపీలు రాజ్‌కుమార్, డీడీ ఉపేందర్, పట్టణ, గ్రామీణ సీఐలు సురేష్, కె.పురుషోత్తం, ఎస్సైలు రాజు, హఖీం, ట్రాఫిక్ ఎస్సై వెంకటేష్, రూరల్ ఎస్సై తిరుపతి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై అన్వర్ ఉల్ హఖ్ తదితరులు పాల్గొన్నారు.

5 కిలోల గంజాయి పట్టివేత

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ మండలం అంకోలి గ్రామంలో నిల్వ ఉంచిన 5 కిలోల గంజాయిని శనివారం ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఈమేరకు శనివారం ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వాధీనం చేసుకున్న గంజాయి, నిందితున్ని విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. అనంతరం ఎక్సైజ్ సీఐ రాకేష్‌కుమార్ మాట్లాడుతూ అంకోలి గ్రామానికి చెందిన బండారి నరేష్ అక్రమంగా గంజాయిని వి క్రయించేందుకు నిల్వ ఉన్నట్లు ముందస్తు సమాచారం మేరకు దాడులు నిర్వహించగా గంజాయి లభించిందన్నారు. దీంతో 5 కిలో గంజాయిని స్వాధీనం చేసుకొని బండారి నరేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు. దీని విలువ సుమారు రూ.30 వేలు ఉంటుంద న్నారు. ఇందులో ఎక్సైజ్ ఎస్సై లచ్చిరాం, సిబ్బంది జె.నరేష్, మహ్మద్, విఠ ల్, ప్రకాశ్, కార్తిక్, సాయి పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న గంజాయి, నిందితుడితో ఎక్సైజ్ పోలీసులు

అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య

తాంసి: ఆదిలాబాద్ జిల్లా తాంసి మండల కేంద్రంలో ఓ యువ కౌలు రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. తాంసి గ్రామానికి బట్టుచిన్న రాజన్న(33) అనే రైతు గత కొద్ది కాలంగా అప్పుల ఊబిలో కూరుకు పోయాడు. తల్లిదండ్రుల పేరున భూమి ఉనప్పటికీ ఆ భూమిని తాను కౌలుకు తీసుకుంటూ మొత్తం 9 ఎకరాలల్లో వ్యవసాయం సాగు చేస్తున్నాడు. అయితే గత సంవత్సరం పంటలు సరిగా పండక పోగా ఈ యేడు కూడా పంట పండుతుందో లేదోనన్న ఆవేదనతో గత కొద్ది రోజులుగా మనస్తాపంతో ఉన్నాడు. అయితే చేసిన అప్పులు తీరుతాయో లేదోనన్న బెంగతో శనివారం ఉదయం పురుగుల మందు తాగాడు. ఈ విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. మార్గ మధ్యంలో ఆయన మృతి చెందాడు. రాజన్నకు భార్య, కూతురు, కొడుకు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

తలమడుగులో ఒక్కరు..

తలమడుగు: అప్పుల బాధతో ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామానికి చెందిన రైతు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామానికి చెందిన మొట్టె మల్లయ్య(50) అనే రైతు శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని గ్రామస్థులు తెలిపారు. మల్లయ్య గత కొన్ని సంవత్సరాల నుంచి తనకున్న వ్యవ సాయ పొలంతోపాటు మరికొంత పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం సాగుచేస్తున్నాడు. కాగా గత రబీ సీజన్‌లో వేరుశనగ పంటను సాగు చేసినప్పటికీ అనుకున్న స్థాయిలో దిగుబడి రాలేదు. దీంతో అప్పులు అధికమయ్యాయి. గత సంవత్సరం అప్పులు ఈ యేడాది అప్పులు అధికమై ప్రతీ రోజు కుటుంబ సభ్యులతో చర్చించే వాడని కుటుంబీకులు పేర్కొన్నారు. వ్యవసా యం కోసం సహకార బ్యాంక్‌లో రూ.లక్ష, ఇతర ప్రైవేటు అప్పులు మూడు లక్షల వరకు ఉ న్నాయన్నారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అప్పుల బాధతో మృతి చెందిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

బాలిక అపహరణ కేసులో ఇద్దరు లొంగుబాటు

మామడ : నిర్మల్ జిల్లా మామడ మండల కేంద్రంలో బాలిక అపహరణ కేసులో ఇద్దరు నిందితులు శనివారం రోజు మామడ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయారని ఎస్‌ఐ మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ వీరిని నోటీసులు ఇచ్చి కోర్టుకు హాజరుకావాలని సూచించారు. బాలిక అపహరణకు ఉపయోగించి కారున సీజ్ చేశామన్నారు. లొంగిపోయిన వారిలో షేక్ జాకీర్, షేక్ అఫ్రోజ్‌లున్నారు.

టీయూ పరిధిలోకి నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలు

డిచ్‌పల్లి: తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోకి నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసే విధంగా తెలంగాణ ఉన్నత విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం చాలా చారిత్రాత్మకమైనదని వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ సాంబయ్య 'ఆంధ్రజ్యోతి'తో చెప్పారు. చాలా రోజుల తర్వాత విశ్వవిద్యాలయానికి నిర్మల్, ఆదిలాబాద్ కళాశాలల ఏర్పాటును అంగీకరించడం శుభపరిణామమన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం ఇంజనీరింగ్ కోర్సులకు కూడా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని వీసీ పేర్కొన్నారు.

22న ఉమ్మడి జిల్లా కార్ఫ్ బాల్ పోటీలు

నిర్మల్‌స్పోర్ట్స్ : ఉమ్మడి జిల్లా అండర్ 14, 17 కార్ఫ్ బాల్ జోనల్ లెవల్ పోటీలకు ఎంపికను ఈ నెల 22న ఆదిలాబాద్‌లో నిర్వహించడం జరుగుతుందని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ నఫేఖాన్ తెలిపారు. ఈ పోటీలను ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1వ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు పీడీ హరిచరణ్‌ను సంప్రదించాలని కోరారు.

బెల్టు షాప్ నిర్వాహకులకు కౌన్సెలింగ్

ఉట్నూర్ : బెల్టుషాపుల్లో అక్రమ మద్యం విక్రయాలు జరిపితే చర్యలు తీసుకుంటామని అక్రమ మద్యం అమ్మకందారులకు ఎక్సైజ్ అధికారులు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో అక్రమంగా బెల్టుషాపులు ఏర్పాటు చేసుకోని మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రానున్న గణేష్ ఉత్సావాలకు అక్రమ మద్యం అమ్మకాలపై దృష్టి పెట్టామని ఎక్సైజ్ ఎస్సైలు వెంకటేశ్వర్వైద్య, రఘులు తెలిపారు.

CHAITANYA COLLEGES
KISHANPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA
Contact:9912272444, 9951172444, 9948172444, 9848667555
CHAITANYA DEGREE COLLEGE (AUTONOMOUS) NAAC – "A GRADE"
CHAITANYA POSTGRADUATE COLLEGE (AUTONOMOUS) (CODE: CHPH)
CHAITANYA COLLEGE OF PHARMACY EDUCATION & RESEARCH (CODE:CCRP)
CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCE (CODE : CITS)
DEGREE ADMISSIONS
WILL BE MADE AT OUR COLLEGE
MANAGEMENT SEATS ARE AVAILABLE IN B.TECH., M.TECH., B. PHARMACY, M.PHARMACY, PHARM.D & PG COURSES

CLASSIFIEDS

సినిమా ఆఫర్!
★ 10-55 సం.లలోపు కొత్తవారికి శుభవార్త! మా నూతన చిత్రం ద్వారా నటీనటులు, అసిస్టెంట్ డైరెక్టర్లు, జూనియర్ రైటర్లుగా ఖచ్చితమైన సినీఛాన్స్‌తో వెండితెరకు పరిచయంకండి. తెలుగు సినీ హెల్ప్‌లైన్ (హైదరాబాద్) 8374122369. వాట్సాప్: 7981007391.
AJV-394580

ఆర్యవైశ్య పెళ్ళి సంబంధాలు
★ వైశ్య వధూవరుల పరిచయ వేదిక తేది: 27-8-17 డాక్టర్స్,ఇంజనీర్స్,ఉద్యోగ,వ్యాపారస్తులకు ఎలాంటి కమీషన్ లేకుండా ఒకే రిజిస్ట్రేషన్ ఫీజుతో ప్రతినెల ఉటుంది. సుమంగళి సేవా సంస్థ NZB సెల్: 9246913222
AJZ-000

శాంభవి రియల్ ఎస్టేట్స్
★ రామోజిఫిలిం సిటీ దగ్గర ప్లాట్లు అమ్మబడును. కొనబడును. అంబర్‌పేట్, అబ్దుల్లాపూర్, కోహెడ, బాటసింగారం, తుర్కాన్‌పేట్, సంప్ర : 7702085867, 9948191917, 9573624969
AJK-391041

LEGAL HELPLINE
★ Phany, Passbook, Survey, NOC, MRO, RDO, Collector Works, Land Disputes, Out of Court Settelments, GHMC, Loans ACB & CBI, Cases,
www.indianLegalhelpline.com Ph:7893011777
AJH-376400

తాగుడు మాన్పించే మందు
మీ ఇంట్లో త్రాగుడుకు బానిసైనవారు ఉన్నారా? త్రాగేవారికి తెలియకుండా త్రాగుడు శాశ్వతంగా మాన్పించవచ్చు. ఇప్పటికే ఈ మందు ద్వారా వేలాది మంది త్రాగుడు మానేశారు. సం. 9666070552, 9666491238
AJK399027

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి
దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం

ప్రతి రోజు...
క్లాసిఫైడ్స్



-: సంప్రదించవల్సిన నెంబర్లు :-
ఆదిలాబాద్ : 99854 11291, నిర్మల్ : 96400 41010

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి
అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులు/సంవత్సర చందాదారులుగా చేరాలనుకుంటూన్నారా! అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.
పత్రిక పంపిణిలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్దంగా ఉంటారు.
నిర్మల్ : 9000673979 | ఖానాపూర్ : 9985416254
భైంసా : 9705353561 | ఆదిలాబాద్ : 9985414352
సి.ఓ. : 9985403060
అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11454
: 08461 - 245304
ఇట్లు: బ్రాంచ్ మేనేజర్
99854 11451

మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

గుడిహత్నూర్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం, తొమ్మిదో తరగతిలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సైపుల్లాఖాన్ తెలిపారు. తొమ్మిదో తరగతిలో (15 సీట్లు), ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ (18), బైపీసీ (11), ఎంఈసీ(40), సీఈసీ (40) సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఈ నెల 23 లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

విద్యుత్ తీగలతో వాహనాదారుల ఇబ్బందులు

- చోద్యం చూస్తున్న ఇరు శాఖల అధికారులు
- భయాందోళనలో స్థానిక ప్రజలు

జర దేఖో!!


విద్యుత్ తీగలకు లారీ తగిలి విరిగిన స్తంభం


కనుగుట్ట బ్రిడ్జి వద్ద స్తంభించిన రాకపోకలు

బోథ్: రోడ్డులేనప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్డు అయిన తర్వాత కూడా ఇక్కట్లు తప్పడం లేదు. ఈ రూట్‌లో ప్రయాణించే కనుగుట్ట, కౌట(బి), సూర్యన గర్, గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో రోడ్డు గుంతల మయంగా మారడంతో రోడ్డు నిర్మిస్తే భాగుంటుందని కనిపించిన నాయకుడికి, అధికారులకు మోర పెట్టుకున్నారు. దాదాపు 5 సంవత్సరాల కాలం పాటు గుంతల రోడ్లపై ప్రయాణిస్తూ సతమతమయ్యారు. అయితే స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల కృషి మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి పొచ్చర క్రాస్ రోడ్డు నుంచి ఘన్‌పూర్ వరకు నిధులు మంజూరయ్యాయి. రోడ్డు ప్రారంభం అయినప్పటి నుంచి ఎన్నో ఆటంకాల మధ్య రోడ్డు పూర్తయింది. పాత రోడ్డుపైన దాదాపు ఒక మీటరున్నర ఎత్తులో రోడ్డు నిర్మాణం జరిగింది. దీంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ తీగలు వాహనాలకు తగలడంతో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇరు శాఖల మధ్య సమన్వయం కరువు..

రోడ్డు ఎత్తుపెరగడం ద్వారా ఎదురయ్యే ఇబ్బందుల గురించి ఆర్ అండ్‌బి అధికారులకు, విద్యుత్‌శాఖ అధికారులకు తెలిసిన అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న తీగలను తొలగించాలంటే అందుకు అవసరమైన నిధులను ఆర్ అండ్ బి శాఖ అధికారులు చాలానా రూపంలో ట్రాన్స్‌కోకు చెల్లించాల్సి ఉంటుంది. ఈ విషయంలో జాప్యం జరగడంతో తరుచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. శనివారం ఉదయం కనుగుట్ట బ్రిడ్జి వద్ద విద్యుత్ తీగలు తగిలి స్తంభం విరిగింది. దీంతో వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పాడింది.

తప్పిన ప్రమాదం...

మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు ప్రతి రోజు ఉదయం మేకల లారీలు ఈ రూట్‌లో అతివేగంగా వెళ్తుంటాయి. ఎప్పటి లాగే తెల్లవారు జామున మేకల లోడుతో వెళ్తున్న లారీకి విద్యుత్ తగలడంతో విద్యుత్ స్తంభం విరిగిపోయింది. దీంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది.

సమస్యను పరిష్కరిస్తాం...

నూతనంగా రోడ్డు నిర్మాణం చేపట్టడంతో విద్యుత్ స్తంభాల పైనుంచి వెళ్లే తీగలు రోడ్డు ఎత్తు పెరుగడం వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమ దృష్టికి వచ్చింది. అయితే ప్రయాణికుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్తాం. సాధ్యమైనంత త్వరలో సమస్యను పరిష్కరిస్తాం.

- ఆర్అండ్‌బి ఈఈ వెంకట్‌రెడ్డి

ఆర్ అండ్ బి నిర్లక్ష్యమే...

ఆర్అండ్‌బి శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే సరైన సమయంలో డీడీ చెల్లించకపోవడం వల్ల విద్యుత్ లైన్‌లను మార్చలేకపోయాం. రోడ్డు పూర్తి చేసే సమంలోనే డీడీ చెల్లించాలని సూచించినా నిర్లక్ష్యం చేస్తున్నారు.

- ట్రాన్స్‌కో ఏఈ లక్ష్మణ్

సంక్షేమ పథకాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి

- బోథ్ ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావు


గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

తాంసి: ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై అభివృద్ధి చెందాలని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావు అన్నారు. శనివారం మండలంలోని వడ్డాడి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. జామిడి గ్రామంలో శ్మశాన వాటికకు భూమి పూజ చేశారు. గోట్కూరి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంఖు స్థాపన చేయగా బండల్ నాగాపూర్ గ్రామంలో యాదవులకు 31 గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. ఇందులో అసిస్టెంట్ కలెక్టర్ గోపి, జేడీఏ శంకర్‌నాయక్, వైద్యాధికారి గజానన్‌రావ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమది రైతు సంక్షేమ ప్రభుత్వమన్నారు. 500 జనాభాతో ఉన్న గ్రామాలని గ్రామ పంచాయతీలుగా చేసేందుకు పూర్తి స్థాయి నివేదికలను సమర్పించడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీల నిర్మాణం కోసం నిధులు విడుద ల చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలలో అవకాశం కల్పిస్తామని ఈ విషయంలో ఎలాంటి ఆందోళనకు చెందవద్దన్నారు. ఇందులో ఎంపీడీవో భూమయ్య, తహసీల్దార్ రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అడ్డిభోజారెడ్డి, ఎంపీపీ మంజులశ్రీధర్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీలత, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు వన్నెల నరేష్, గంగన్న, టీఆర్‌ఎస్ మండల కన్వీనర్‌లు కృష్ణ, సంజీవ్ రెడ్డి, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ...

తాంసి, భీంపూర్ మండలాలకు చెందిన 68 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే బాపురావ్ పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి రూ.75,116 ను అందజేశారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు.

మమ్మల్ని ఆదుకోండి సారూ...!


ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న లక్ష్మీ, రాకేష్

తాంసి: మాకు తల్లిదండ్రులంటే తెలియదు.. చదువుకోవాలని ఉంది. తమను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఒక రోజు తింటూ మరో రోజు పస్తులుంటున్నాం. మమ్మల్ని చదివించి. మమ్మల్ని ఆదుకోండి అంటూ అక్కాతమ్ముడు రోదించిన తీరు అందరిని కలిచి వేసింది. వివరాల్లోకి వెళ్తే... తాంసి మండలం బండల్‌నాగాపూర్ గ్రామానికి చెందిన చినబాయి, రాములు గత 9 సంవత్సరాల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. వీరికి ముగ్గురు సంతానం. ఇందులో పెద్ద కుమార్తె స్వాతి వివాహమై అత్తగారింటికి వెళ్లి పోయింది. మరో కూతురు లక్ష్మి(11), రాకేష్(6)లు తమ మేనత్త లక్ష్మి ఇంటి వద్ద ఉంటున్నారు. అయితే 7వ తరగతి వరకు చదివిన లక్ష్మి కూలీ పనులకు వెళ్తాంది. శనివారం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేబాపురావును అక్కాతమ్ముడు కలిసి తమను ఆదుకోండి సారూ.. అంటూ కాళ్ల మీద పడి బోరున విలపించింది. గ్రామస్థులు వారి ఆవేదనను ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వారికి కొంత నగదు ఇవ్వడమే కాకుండా వాళ్లను ఉన్నత చదువులు చదివిస్తానని హామీ ఇచ్చాడు.

'నాయిబ్రాహ్మనులను ఆదుకోవాలి'

తలమడుగు: తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామంలో నాయిబ్రాహ్మణ సంఘం సమావేశాన్ని శనివారం నిర్వహించారు. చి నాయిబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన నాయిబ్రాహ్మణులకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలను అందించి ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 250 కోట్ల రూపాయలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సునితశాస్త్రీ, గ్రామకమిటీ అధ్యక్షులు కె.ప్రతాప్, గ్రామపెద్దలు మల్లయ్య, కేథరేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆశన్న, నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు పొచ్చన్న, భూమన్న, రాజన్న, మహేందర్, శ్రీనివాస్, రాజేందర్, లస్మన్న, గంగాధర్, రాములు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మైక్రో వాటర్‌షెడ్ కమిటీ ఎన్నిక

బజార్‌హత్నూర్: మండలంలోని గిర్నూర్ గ్రామపంచాయతీలో మైక్రో వాటర్‌షెడ్ కమిటీని సర్పంచ్ రేణుక షేక్‌రావ్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. ఈ వాటర్‌షెడ్‌లో రైతుల అభివృద్ధి కోసం కట్టల పనులు, భూమికోత నిల్వ పనులు, రాళ్లకట్టల పనులు పశువుల తొట్టిలు, ట్యాంకులు మెటీరియల్ పనులు, వ్యవసాయ సంస్థ అమలు చేస్తారు. ఈ కమిటీలో చైర్మన్‌గా మడావి రేణుకషేక్‌రావ్ సెక్రెటరీగా రెండ్ల యోగేస్, మెంబర్‌లుగా గణేష్, కండేరావ్, మోతి రాం, గంగయ్య, నల్లనాగు నర్సయ్య అష్టం పోతన్న, సురేఖ, సాయి చైతన్యలను ఎన్నుకున్నారు.

మండల కేంద్రంలో శివపూరాణం సమాప్తి

బోథ్: మండల కేంద్రంలోని శివమార్కండేయ ఆలయంలో శ్రావనమాసాన్ని పురస్కరించుకొని శివపురాణం శ్రావన కార్యక్రమం ప్రారంభమైంది. చివరి రోజైన శనివారం రోజున శివపురాణం పూర్తి చేశారు. ఈ సందర్భంగా దేవాలయంలో శ్రీశ్రీశ్రీ సాయిరాం మహారాజ్ భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచనాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గీతాసా రాంశాన్ని భగవద్గీత ప్రచారకులు శ్రీ సురేష్ వైద్య భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ అధ్యక్షుడు బిత్తిరి నర్సయ్య పాల్గొన్నారు.

ఘనంగా సంత్‌సేవాలాల్ పుణ్యతితి..

మండలంలోని సొనాల గ్రామంలోని రామాలయంలో శనివారం సంత్ సేవా మహారాజ్ పుణ్యతితి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంత్‌సే వామహారాజ్ చేపట్టిన కార్యక్రమాలను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు సి.రవీందర్, కోశాధికారి సుభాష్, మండలంలోని పలు గ్రామాలకు చెంది నాయిబ్రాహ్మణులు పాల్గొన్నారు.

'విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి'


తహసీల్దార్ గంగాధర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నేరడిగొండ: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు తీగల నవీన్, ఎస్‌బాబులాల్‌లు కార్యకర్తలో కలిసి తహసీల్దార్ కూనల గంగాధర్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన ది నోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పాడి మూడు సంవత్సరాలు గడుస్తున్న సాధించిన అభివృద్ధి ఏమి లేదని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా పలువురికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు రాజశేఖర్, జితేందర్‌సింగ్, శివకాంత్, హిరాసింగ్, జనార్ధన్, గణేష్, ప్రశాంత్, ఉత్తమ్ షేర్‌సింగ్, సురేష్, దిలీప్‌కుమార్ తది తరులు పాల్గొన్నారు.

'కేసీఆర్‌ను విమర్శించే అర్హత కాంగ్రెస్‌కు లేదు'

సిరికొండ: ప్రజల్లో పోయిన విశ్వాసం, ఉనికిని కాపాడుకోవడం కోసమే కాంగ్రెస్ పార్టీ నాయకులు రాద్ధాంతం, ఆందోళనలు చేస్తున్నారని టీఆర్‌ఎస్ నాయకులు మండిపడ్డారు. శనివారం సిరికొండలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీఆర్‌ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గోర్చండ బాలాజీ, స్థానిక సర్పంచ్ పెంటన్నలు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపడుతూ బంగారు తెలంగాణ సాధన దిశగా దూసుకుపోతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు ఏమాత్రం లేదని అన్నారు. ఇందిరమ్మ పథకం పేరుతో ఇళ్లను నిర్మించి ప్రభుత్వ సొమ్మును పూర్తిగా దోచుకున్నారని ఆరోపించారు. మత్స్యకారులకు ఉచితంగా చేపల పంపిణీ, గొర్ల కుర్మలకు సబ్సిడీ ధరలపై గొర్రెల పంపిణీ చేస్తూ వారి ఆదరణ పొందుతున్నారన్నారు. అభివృద్ధిని అడ్డుకుంటే కాంగ్రెస్ నాయకుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో టీఆర్‌ఎస్ నాయకులు బియ్యాల మల్లేష్, తోకల చందు, గుగిళ్ల గణేష్, ఇస్తారి, నర్సయ్య, అహ్మద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

తలమడుగు: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పరిరక్షించాలని కజ్జర్ల సర్పంచ్ నారాయణ రెడ్డి కోరారు. శనివారం మండలంలోని కజ్జర్ల పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటేందుకు తనవంతుగా 800 మొక్కలను ఇంటింటికి పంపిణీ చే శానన్నారు. ఇంటిలో నాటిన మొక్కలను తమ పిల్లలాగా సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. గత రెండు విడుతలుగా హరితహారం కార్యక్రమం గ్రామపంచాయతీలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా పాఠశాలలో విద్యార్థులు మొక్కలను నాటి సంరక్షించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను అందిస్తానని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజా, ఉపాధ్యాయులు రమాకాంత్, సాంబన్న,విద్యాకమిటీ చైర్మన్ ఆశన్న, గ్రామస్తులు గంగన్న, రవి, రమణ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు ఆపాలి: యువజన సంఘం

బజార్‌హత్నూర్: దేశంలో దళితులపై దాడులు జరగడాన్ని మొర్కుండే అంబేద్కర్ యువజన సంఘం తీవ్రంగా ఖండించారు. దళితులపై దాడులు ఆపాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సివస్తోందని వారు హెచ్చరించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సాగర్ జిల్లా రేన్వాజి గ్రామంలో దళిత దంపతులపై దాడిచేసి మహిళ ముక్కు కోయడంపై మండిపడ్డారు. ఇందులో జగదీశ్వర్, సభ్యులు సత్యపాల్, ఖర్చు, రాజు, అక్షయ్, సంతోష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాడుతాం

ఆదిలాబాద్‌టౌన్: రాష్ట్రంలో బీడీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు పోరాడుతామని టీఆర్‌ఎస్‌కేవీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రూప్‌సింగ్, రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లినర్సయ్యలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక టీఎన్జీవోస్ సెంట్రల్ గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మికుల పట్ల అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర బీడీ వర్కర్స్ యూనియన్ పోరాడుతుందన్నారు. బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ముఖ్యధ్యేయంగా పోరాటం నిర్వహిస్తూ బీడీ పరిశ్రమను కాపాడుతామని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా బియ్యాల అనసూయ, ప్రధాన కార్యదర్శులుగా మామిడాల జ్యోతి, లలిత, ఉపాధ్యక్షులుగా కె. లలిత, గంగామణి, గేర్జం లతక్క, కార్యదర్శులుగా ముల్లెవార్ శేఖర్, పొచ్చన్న,బియ్యాల రాజేష్ తదితరులున్నారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సాజిదోద్దిన్, జోగు ఫౌండేషన్ చైర్మన్ జోగు ప్రేమేందర్, బీడీ కార్మికులు, తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ బీసీ అభ్యర్థుల నుంచి బీసీ స్టడి సర్కిల్‌లో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడి సర్కిల్ డైరెక్టర్ ప్రవీన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. టీఎస్‌పీఎస్‌సీ ఇటీవల ప్రకటించిన అటవీ శాఖలోని బీట్ ఆఫీసర్స్, సెక్షన్ ఆఫీసర్స్, రేంజ్ ఆఫీసర్స్ ఉద్యోగాలకు నిర్వహించే రాత పరీక్షలకు ఈ నెల 21 నుంచి ఉచిత శిక్షణ కోసం ఆన్‌లైన్‌లో 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అదే విధంగా సెప్టెంబర్ 4 నుంచి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం లక్ష 50 వేలు, పట్టణ ప్రాంత అభ్యర్థులకు రూ.2లక్షలు మించకూడదన్నారు. అభ్యర్థుల ఇంటర్, డిగ్రీ మార్కుల ఆధారంగా 150 మందిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు 08732- 221280, 9949684959కు సంప్రదించాలన్నారు.

కెరీర్ గైడెన్స్‌కు భారీ స్పందన

బోథ్: మండల కేంద్రంలోని ప్రగతి పాఠశాలతోపాటు వాగ్దేవి కళాశాలల్లో కెరీర్ గైడెన్స్‌పై తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ, నిర్మాణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కెరీర్ గైడెన్స్‌కు విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన లభించింది. ముందస్తుగా కెరీర్ గైడె న్స్‌పై ప్రచారం నిర్వహించడంతో అధిక సంఖ్యలో విద్యార్థులు ఈ అవగాహన కార్యక్ర మానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిటైర్డ్ ఉపాధ్యాయులు జీవన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కె. పోశెట్టి, విద్యార్థులకు దశదిశా నిర్దేశించారు. ఫౌండేషన్ తరుపున సాయికిరణ్, చరణ్‌లు విద్యార్థులకు వివిధ కోర్సుల గురించి వివరించారు. ఫౌండేషన్ చైర్మన్ తుల అరుణ్‌కుమార్ మాట్లాడుతూ లక్ష్యంతో చదివితే సాధించందేమిలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా ఎన్నో రంగాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలను తెలుసుకోని రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తుల అరుణ్

జిల్లాలో భారీ వర్షం

- జలమయమైన రోడ్లు
- మత్తడి ప్రాజెక్టులోకి వరద నీరు
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

తాంసి: తాంసి, భీంపూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో శనివారం తెల్లవారు జాము నుంచి వర్షం కురుస్తూనే ఉంది. దీంతో తాంసి మండలంలోని వడ్డాడి గ్రామ సమీపంలో ఉన్న మత్తడి వాగు ప్రాజెక్టులోకి కొద్ది పాటి వరద నీరు వచ్చి చేరింది. గత 20 రోజుల నుంచి కురవని వర్షాలు ఎట్టకేలకు కురుస్తుండడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక తమ పంటలు పండినట్లేనన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మత్తడి వాగుప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 277.5 కాగా శనివారం సాయంత్రం నాటికి 276.1కు చేరుకుంది. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 146 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటితో జలకళను సంతరించుకుంది.

ఇచ్చోడలో...

ఇచ్చోడ: నెల రోజులుగా మండలంలో చినుకు జాడ కరువైంది. ఖరీఫ్ ప్రారంభ కాలంలో కురిసిన వర్షాలతో మురిసి పోయిన రైతులు తీరా వర్షాలు ముఖం చాటేయడంతో రైతులు ఆందోళన చెందారు. పత్తి, సోయా పంటలు ఇచ్చోడ డివిజన్ పరిధిలో ఆశాజనకంగా ఉన్నాయి. పొట్ట దశలో పత్తి, మొగ్గ దశలో సోయా పంటలు ఏపుగా పెరుగుతున్నాయి. శనివారం ఉదయం వర్షం భారీగా కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


రోడ్లపై నిలిచిన వర్షపు నీరు

సిరికొండలో..

సిరికొండ: మండలంలో శనివారం భారీ వర్షం కురిసింది. గత కొంత కాలంగా వర్షాలు లేక ఆందోళన చెందుతున్న తరుణంలో భారీ వర్షం కురియడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీంతో విద్యుత్ సరఫరాను నిలిపి వేశారు. ఈ వర్షాకాలంలో మండలంలో ఇదే మొదటి భారీ వర్షంగా పేర్కొనవచ్చు. ఈ భారీ వర్షంతో పాఠశాలలకు సెలవు ప్రకటించారు. రోడ్డ పై నీరు నిలిచి పోయింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని వాయిపేట్, సోన్‌పెల్లి, రిమ్మా, పోచంపల్లి, కొండాపూర్, నేరడిగొండ(జి), ధర్మసాగర్‌లో భారీ వర్షం కురిసింది.


సెలవు ప్రకటించడంతో విద్యార్థుల కేరింతలు

'15 ఏళ్ల లోపు పిల్లలకు టీకాలు వేయించాలి'


బోథ్‌లో టీకాలు వేస్తున్న వైద్యులు


బజార్‌హత్నూర్‌లో...


సిరికొండలో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

తాంసి: 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ రూబెల్లా టీకాలు వేయాలని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని మండల ఆరోగ్య శాఖాధికారి డా.కుమారస్వామి అన్నారు. శనివారం మండలంలోని వడ్డాడి గ్రామంలో పిల్లలకు రూబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తాంసి మండలంలోని అన్ని గ్రామాలలో ఈ టీకాలు వేయడం ప్రారంభించామన్నారు. ఇందులో సిబ్బంది మహేందర్, లక్ష్మి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

బోథ్: మీజిల్స్ రుబెల్లా టీకాల కార్యక్రమంలో మూడో రోజైన శనివారం సైతం కొనసాగాయి. బోథ్‌లోని సెయింట్‌థామస్ నాగభూషణం పాఠశాలతో పాటు బోథ్‌లోని హరిజన వాడ పాఠశాలల్లో కార్య క్రమాన్ని కొనసాగించారు. డాక్టర్ నవీన్‌రెడ్డి పర్యవేక్షణలో ఆయా గ్రామాల ఏఎన్ఎంలు పూర్తి చేశారు. సెయింట్ థామస్ పాఠశా లలోని 650 మంది విద్యార్థులకు టీకాలు చేశారు. ఈ కార్యక్ర మంలో వైద్యసిబ్బంది ఏఎన్ఎంలు రాధాదేవి, కృష్ణవేణి, లలిత, వనజ, అనసూయలతోపాటు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, జ్యోత్స్న, విజయలక్ష్మి, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మండలంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది మీజిల్స్, రూబెల్లా టీకాలను వేశారు. విద్యార్థుల్లో రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకు ఈ టీకాలను వే యాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌమ్య సధా, ప్రిన్సిపాల్ రాజశేఖర్, ఏఎన్ఎం అనురాధా, అంగన్ వాడీలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

సిరికొండ: మీజిల్స్, రూబెల్లా(ఎంఆర్) టీకాలు పిల్లలకు తప్పకుండా వేయించాలని వైద్య సిబ్బంది సూచించారు. శనివారం సిరికొండ మండల కేంద్రంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న చిన్నారులకు వైద్య సిబ్బంది ఎంఆర్ టీకాలు వేశారు. ప్రాణాంతకమైన వ్యాధులను అరికట్టేందుకు ఈటీకాలు ఎంతో దోహదపడుతాయన్నారు. 9 నెలలు నిండిన పా నుంచి 15 సంవత్సరాలు నిండిన పిల్లలకు ఈ టీకాలు తప్పని సరి అని, వీటిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఇందులో ఏఎన్ఎంలు సుమిత్ర, సుశవీల, ఆరోగ్య కార్యకర్త గంగారాం, ఆశా వర్కర్ ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గడ్డి నివారణపై అవగాహన సదస్సు

బేల: వ్యవసాయ శాఖ, జిల్లా ఎరువాక కేంద్రం ఆధ్వర్యంలో శనివారం కాప్సి, మసాల(బి) గ్రామ రైతులకు వయ్యారి భామ గడ్డి నివారణపై ఏరువాక కేంద్రము వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సుదాన్షుకస్బే, సహాయ వ్యవసాయ సంచాలకులు డి.పుల్లయ్య అవగాహన కల్పించారు. గ్రామీణ విత్తనోత్పత్తి పథకం ద్వారా సోయా, కంది పంటలను పరిశీలించారు. వివిధ దశల్లో తెగుళ్ల పురుగులు, గులాబీ పురుగు, కాండం తొలుచు పురుగు నివారణ, సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. నాణ్యమైన విత్తనాలు భద్రపరిచి తదుపరి సీజన్‌లో విత్తనాలు వాడాల్సిందిగా రైతులకు సూచించారు.ఇందులో వ్యవసాయ అధికారి భగత్ రమేష్, కాప్సి సర్పంచ్ గెడాం భాగ్యరేఖ కిషోర్, దోప్టాల పీఏసీ ఎస్ చైర్మన్ జితేందర్ రైతులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ

ఆదిలాబాద్‌టౌన్: మిషన్ భగీరథ పథకంలో భాగంగా రూ.16లక్షల 85వేల అంచ నాతో మావల మండలం మావల పంచాయతీలోని దస్నాపూర్‌లో గల సరస్వతి నగర్, దోబి కాలనీలో నిర్మించే వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సర్పంచ్ ఉష్కం రఘుపతి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావల పంచాయతీలో ప్రజలు అసౌకర్యాలతో ఇబ్బందులు ఎదుర్కొవద్దన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం అనేక సంక్షేమ పథకాలతో పాటు సౌకర్యాలను కూడా అందుబాటులోకి తీసుకొస్తుందన్నారు. ప్రజా సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఎన్నో రోజులుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఉన్న వాటర్ ట్యాంక్ నుంచి సరఫరా సరిపోక పోవడంతో నూతనంగా ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో స్థానిక వార్డు సభ్యుడు, రాజేశ్వర్, నరేందర్, రాజు, గోపికృష్ణ, అనిల్ పాల్గొన్నారు.

సినిమా గైడ్ ఆదిలాబాద్



గణేష్: లై

మహేశ్వరీ : ఫిదా

నటరాజ్, 70ఎంఎం : నేనేరాజు నేనే మంత్రి

నటరాజ్ డీలక్స్ ,35 ఎంఎం : జయ జానకీ నాయక

నేడు ఆదివాసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేం

ఉట్నూర్: ఈ నెల 20న ఆదివాసీ సంఘాల అత్యవసర రౌండ్‌టేబుల్ సమావేశం స్థానిక కుమ్రం భీం ప్రాంగణంలో ఏర్పాటు చేసినట్లు ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు, తుడుం దెబ్బ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆత్రం తిరుపతిలు తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాలోని ఆదిమ తెగలు, కుల సంఘాలు, ఉద్యోగ, విద్యార్థి సంఘాల నాయకులు, మేధావులు హాజరు కావాలని కోరారు.

నేటి పొలాల పండుగ జాతరకు తరలిరండి

- నేతగాని హక్కుల పోరాట సమితి పిలుపు


మాట్లాడుతున్న కొత్తపల్లి గంగేశ్వర్

ఉట్నూర్ రూరల్: మాదిరి పొలాల పండుగ తరహాలో ఆదివారం నిర్వహించనున్న పొలాల పండుగ జాతర కార్యక్రమానికి ప్రజలు తరలి రావాలని నేతకాని హక్కుల పోరాట సమితి పిలుపునిచ్చింది. శనివారం సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తపల్లి గంగేశ్వర్ స్థానిక ప్రెస్ భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రజల సాంస్కృతితో ముడిపడిన ఎడ్ల పండుగను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సమితి రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం అశోక్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు జాడి కేశవ్, తాళ్లపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతాశయంతో చదవాలి

- 'పూలాజీ' ఫ్రెషర్స్ డేలో డీఎస్పీ చంద్ర ప్రభు


కళాశాల విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

ఉట్నూర్: ప్రతీ విద్యార్థి ఉన్నతాశయంతో చదువుకుంటేనే లక్ష్యాన్ని చేరుతారని ఉట్నూర్ డీఎస్పీ వేముల చంద్రప్రభు అన్నారు. శనివారం ఆయన స్థానిక స్టార్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పూలాజీ బాబా జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో మాట్లాడారు. ఇంటర్మీడియట్ దశలో ప్రతీ విద్యార్థి ఇతర వ్యాపకాలకు ఆకర్షితులు కాకుండా తమ కుటుంబం, తల్లిదండ్రుల పరిస్థితిని గుర్తుంచుకోవాలన్నారు. అప్పుడే కన్నవారి ఆశయం నేరవేరుతుందన్నారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, కళాశాల డైరెక్టర్ రాథోడ్ రితేష్, ప్రిన్సిపాల్ రైస్, అన్నెడ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే మనుగడ: డాక్టర్ వసంత్‌రావు


నార్నూర్ పీహెచ్‌సీలో మొక్క నాటుతున్న డాక్టర్ వసంత్‌రావు

నార్నూర్: మొక్కలతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, పర్యావరణం సమతుల్యం ఉంటుందని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ వసంత్‌రావు పేర్కొన్నారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. శనివారం ఆయన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలను నాటిన అనంతరం మాట్లాడారు. మొక్కలను విరివిగా పెంచితే స్వచ్ఛమైన ఆక్సిజన్ దొరుకుతుందన్నారు. రోగులకు సకాలంలో వైద్యం అందించాలని, ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలని డాక్టర్లను హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వానా వానా వెల్లువాయే..

- ఎడతెరపి లేకుండా కురుస్తున్న వాన.. పొంగుతున్న వాగులు.. కాలువలుగా మారిన రోడ్లు
- రైతుల హర్షం



ఉట్నూర్‌లో ఎడతెరపిలేకుండా పడుతున్న వర్షం.. హస్నాపూర్‌లో కాలువగా మారిన రోడ్డు

ఉట్నూర్: వాతావరణ శాఖ అంచనాలు నిజమయ్యాయి. అల్ప పీడనం కారణంగా ఏజెన్సీ ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం రాత్రి వరకు తెరపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. మధ్య మధ్య చిరు జల్లులతో అలరిస్తున్నా.. భారీగానే వర్షం పడుతోంది. శనివారం ఉదయం నుంచి రెండు సార్లు భారీ వర్షం కురిసింది. దీంతో ఉట్నూర్, శ్యాంపూర్, బీర్సాయిపేట, దంతన్‌పల్లి, నర్సాపూర్, నాగాపూర్ ప్రాంతాలలో వాగులు, వంకలు పొంగాయి. ఉట్నూర్‌లో 30 మిల్లీమీటర్లు, నార్నూర్‌లో 9, గాదిగూడలో 9, ఇంద్రవెల్లిలో 8 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు రెవెన్యూ వర్గాలు తెలిపాయి. ఖరీఫ్ కాలం ప్రారంభం నుంచి వర్షాలు అంతంత మాత్రమే పడుతున్నప్పటికి శనివారం కురిసిన భారీవర్షం పైర్లకు ప్రాణం పోసిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. హస్నాపూర్‌లో మురుగు కాలువలు పొంగి రోడ్లు కాలువలుగా మారాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మురుగు కాలువల్లో పూడికలను ఎప్పటికప్పుడు తొలగించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్వామి వివేకనంద యూత్ అధ్యక్షుడు జాదవ్ వివేక్‌వరప్రసాద్ విమర్శించారు. ఉట్నూర్ పట్టణంలోని రోడ్లన్నీ బురదమయ మయ్యాయి. ప్రధాన రహదారిపై స్టేట్ బ్యాంక్ చౌక్ వద్ద రోడ్డుపై గుంతల్లో వర్షపు నీరు చేరడంతో ప్రజలు, వాహన చోదకులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు.

నార్నూర్: గాదిగూడ, నార్నూర్ మండలాల్లో భారీగా వర్షం కురుస్తోంది. ఈ ఏడాది వర్షాకాలంలో ఇంత భారీగా వర్షం పడటం ఇదే మొదటిసారి. వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాలతో పైర్లకు మేలు కలుగుతుందని, పంటలు బాగా పండుతాయని అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సంత్‌సేన్ మహారాజ్ పుణ్య తిథి


సంత్‌సేన్ మహారాజ్‌కు నివాళులు అర్పిస్తున్న నాయీ బ్రాహ్మణులు

ఉట్నూర్ రూరల్: నాయీ బ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో శనివారం కుల గురువు సంత్‌సేన్ మహారాజ్ పుణ్య తిథిని ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ శివ రామ గురుదత్త సాయి కృష్ణ మందిరంలో సంత్ సేన్ మహారాజ్ పుణ్యతిథిని మాన్ సింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రవచనాలను చేశారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ మండల అధ్యక్షుడు శ్రీ మంగల్ పుండలిక్, ప్రధాన కార్యదర్శి రాచకొండ నవీన్, సంఘం నాయకులు దేవయ్య, గురువయ్య, వెంకటేష్, రమేష్, సంతోష్, నారాయణ, లావణ్య, లక్ష్మీ, కవిత, సరిత, శ్రీనివాస్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నాబావు సాఠే జయంతి పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఉట్నూర్ రూరల్: భారతీయ సాహిత్య సామ్రాట్ అన్నాబావు సాఠే జయంతి పోస్టర్లను స్థానిక నాయకులు శనివారం ప్రెస్ భవన్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కాక్డే గణేష్, ప్రధాన కార్యదర్శి అరికెల అశోక్ మాట్లాడుతూ జయంతి కార్యక్రమాలకు మంత్రి రామన్న, ఎంపీ నగేష్, ఎమ్మెల్యే రేఖానాయక్, మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తదితరులు హాజరు అవుతారిని తెలిపారు. కార్యక్రమంలో లాజర్, సంజీవ్, మనోహర్, రవి, నాతరి రాజు, జాదవ్ రాందాస్, వాగ్మారే నారాయణ, సతీష్, దాసరి రాంప్రసాద్, గోడిసెల మహేష్, కాంబ్లే విశ్వంబర్ తదితరులుపాల్గొన్నారు.

ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

- శాంతి కమిటీ సమావేశంలో ఆర్డీవో బానోత్ విద్యాసాగర్
- డీజేలు, పాటలపై నిషేధం.. గోవధ నిషేధంతో వాటిని రవాణా చేయొద్దు: డీఎస్పీ చంద్ర ప్రభు


మాట్లాడుతున్న ఆర్డీవో విద్యాసాగర్

ఉట్నూర్: ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఉట్నూర్ ఆర్డీవో బానోత్ విద్యాసాగర్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన తన కార్యాలయంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడారు. వినాయక ఉత్సవాలతో పాటు బక్రీద్ పండుగ వస్తున్నందున ప్రతీ ఒక్కరు సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనం వరకూ అన్ని పక్కా ప్రణాళికలతో ఏర్పాట్లు చేస్తామని అన్నారు. 108 సేవలు, ఫైర్ సిబ్బందిని కూడ అప్రమత్తంగా ఉంచుతామని అన్నారు. ఉట్నూర్ డీఎస్పీ వేముల చంద్రప్రభు మాట్లాడుతూ బెల్టు షాపులను పూర్తిగా నియంత్రిస్తున్నామన్నారు. వినాయక ఉత్సవాల్లో డీజేల వినియోగాన్ని, కొన్ని పాటలను నిషేధించామన్నారు. ఇతరుల మతపరమైన మనోభావాలు దెబ్బతినకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలని అన్నారు. చట్టాన్ని ప్రతీ ఒక్కరు గౌరవించాలని, వినాయక మండళ్లకు కావాల్సిన కరెంట్ కోసం రూ.1,406లను చలాన్ ద్వారా చెల్లించాలన్నారు. దేశంలో గో వధను నిషేధించినందున ఎవరు కూడ గోవులను రవాణా చేయకూడదన్నారు. ఎవరికైన తెలిస్తే అడ్డుకోకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. తహసీల్దార్ విశ్వనాథ్, డీడీఎంహెచ్‌వో వసంత్‌రావు, సర్పంచ్ ఆశారెడ్డి, సీఐ గణపత్ జాదవ్, విద్యుత్ ఏఈ రాజేశం, ఎస్ఐలు, హిందూ, ముస్లిం మత పెద్దలు, రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఉట్నూర్ మైనార్టీ గురుకుల విద్యార్థులు


పోటీలకు ఎంపికైన పాఠశాల విద్యార్థులు

ఉట్నూర్: జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ ఎంపిక పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఉట్నూర్ మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మహ్మద్ ఖాజ తెలిపారు. ఆరో తరగతి విద్యార్థి బురహన్, ఏడో తరగతి విద్యార్థులు రిహాన్, యాసర్‌లు ఎంపికైనట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను ప్రిన్సిపాల్ ఖాజా, వార్డెన్ మోహిసిన్, పీఈటీ పి. ప్రియాంక అభినందించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.



మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే

కిలిమంజారో పర్వతారోహణ చేసిన విద్యార్థికి ఘన స్వాగతం ● విద్యార్థిని సన్మానించిన కలెక్టర్, ఎమ్మెల్యే

ఆసిఫాబాద్ రూరల్: కృషి, పట్టుదల ఉంటే సాధ్యం కానిది లేదని కుమరంభీం జిల్లా కలెక్టర్ చంపాలాల్ అన్నారు. శనివారం కిలిమంజారో పర్వతారోహణ చేసిన జిల్లాకు చెందిన విద్యార్థి నాయిని మల్లేష్ ఆసిఫాబాద్ చేరుకోవడంతో పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు, స్వేరోస్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ పట్టణంలోని కుమరం భీం, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి పట్టణంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థి మల్లేష్‌తో పాటు అతని తల్లిదండ్రులను కలెక్టర్ చంపాలాల్, ఎమ్మెల్యే కోవలక్ష్మిలు శాలువాలతో, పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుమరం భీం జిల్లాకు చెందిన విద్యార్థి కిలిమంజారో పర్వతారోహన చేయడం అభినందనీయమన్నారు. దీంతో జిల్లా పేరు చరిత్రలో నిలిచి పోతుందన్నారు. విద్యార్థి తన సెల్ఫ్ కాన్ఫడెన్స్‌తో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని కొనియాడారు. ఎన్ని కష్టాలు వచ్చిన సాధించాలనే తపనతో లక్ష్యాన్ని చేరుకోవడం అభినందనీయమన్నారు. జిల్లాకే కాకుండా పాఠశాల, తల్లిదండ్రులకు, గురువులకు ఎంతో గర్వకారణమన్నారు. రాబోవు కాలంలో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే



కుమరం భీం విగ్రహానికి పూల మాల వేస్తున్న విద్యార్థి మల్లేష్

కోవలక్ష్మి మాట్లాడుతూ కిలిమంజారో పర్వతారోహన్ని జిల్లాకు చెందిన విద్యార్థి అధిరోహించి ఆదివాసీల్లో చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఆదివాసీలకు స్ఫూర్తిగా మారాడని అన్నారు. పర్వతారోహణపై కుమరం భీం, అంబేద్కర్, ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటాలను ప్రదర్శించి, శిఖరంపై త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి దేశ ఖ్యాతిని చాటాడని అన్నారు. ఆదివాసీల్లో గుర్తింపు తెచ్చారని అన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ వద్దకు తీసుకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఈ సందర్భంగా విద్యార్థి మహేష్‌ను స్వేరోస్, తెలంగాణ జాగృతితో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ కనక యాదవ్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గందం శ్రీనివాస్, డీఆర్‌డీఓ శంకర్, రీజనల్ కో ఆర్డినేటర్ రమేష్, డీసీఓలు సత్యనారాయణ, గంగాధర్, ప్రిన్సిపాళ్లు శ్రీనివాస్‌రెడ్డి, రాజారాం, స్వేరోస్ నాయకులు ఊశన్న, హేమంత్‌సిండె, లక్ష్మణ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

మంచిర్యాల క్రైం: దక్షణాఫ్రికాలోని కిలిమంజారో 5895 మీటర్ల ఎత్తైన పర్వతాన్ని అధిరోహించిన ఆదిమ గిరిజన తెగకు చెందిన మల్లేషను శనివారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అభినందించారు. ఈ సందర్భంగా ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ తాళ్లపెల్లి దీపిక, బాస్కర్‌గౌడ్‌ల కుమారుడు పేద విద్యార్థి అయినప్పటికి ఎంబీబీఎస్‌లో రాష్ట్ర స్థాయిలో 1603 ర్యాంకును సాధించి జిల్లా యువజన సర్వీస్‌లు, గ్రామాభివృద్ధి శాఖల సహకారంతో చదువుకున్నందుకు గాను రూ.1.6లక్షల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు.

రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక



ఎంపికైన క్రీడాకారులు

బెల్లంపల్లి టౌన్: పట్టణ ంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో శనివారం జిల్లా క్యారమ్స్ జట్టు ఎంపిక పోటీలు జరిగాయి. ఈ పోటీలను జిల్లా క్యారమ్స్ అసోసియేషన్ కన్వీనర్ తనుగుల రాజన్న ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా అయిన ఆదిలాబాద్, ఆసీఫాబాద్, మంచిర్యాల, జిల్లాల నుంచి క్యారమ్స్ క్రీడాకారులకు రాష్ట్ర పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా జట్టు ఎంపికకొరకు ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారుల వివరాలను ఆయన వెల్లడించారు. పురుషుల విభాగం క్రీడాకారులు ఎస్ మహేష్ బెల్లంపల్లి, ఆర్ సృజన్‌కుమార్ శ్రీరాంపూర్, కే మల్లేష్ బ్లెలంపల్లి, సురేష్ శ్రీరాంపూర్, ఎం రమేష్ శ్రీరాంపూర్, కే శ్రీనివాస్ శ్రీరాంపూర్, ఆదిలాబాద్ పురుషుల జట్టు... ఏ రమేష్ ఆదిలాబాద్, రాహుల్, డీ శ్యాంసుందర్, సృజన్, ఎండీ రంజాన్, కుమ్రంబీం పురుషుల జట్టు..... కేహెచ్ శంషోద్దీన్, వీ రమేష్, జీ సురేందర్, డీ శ్రావణ్, రియాజ్‌అహ్మద్, ఏ అనీల్‌లు ఎంపికైనట్లు తెలిపారు. అంతే కాకుండా మంచిర్యాల జిల్లా మహిళల జట్టులో ఎం స్వాతి, ఉన్నీసా, సౌమ్య, కే. అశ్విని, ఏ సాయిప్రియ, ప్రియాంక, ప్రవిత, కుమ్రంభీం జిల్లా మహిళల జట్టు... సరిష్మాగౌడ్, రమ్య, టీ రమ్య, కే మల్లిక, స్నేహలు ఎంపికైనట్లు తె లిపారు. ఈ పోటీల్లో ఎంపికైన జిల్లా క్రీడాకారులు ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు పెద్దపల్లి జిల్లా ఎన్‌టీపీసీలో జరిగే రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్ క్యారమ్స్ పోటీల్లో వీరు పాల్గొంటారని వివరించారు.

అటవీశాఖ ఉద్యోగాలకు శిక్షణ

మంచిర్యాల టౌన్: ఇటీవల ప్రకటించిన అటవీశాఖ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు టీఎస్ బీసీ ఈఎస్‌డీ అండ్ ట్రైనింగ్ సెంటర్(టీఎస్ బీసీ స్టడి సర్కిల్) ఆదిలాబాద్ డైరెక్టర్ జి ప్రవీణ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

బీట్ అధికారులు, సెక్షన్ ఆఫీసర్‌లు, రేంజ్ అధికారుల ఉద్యోగాల రాత పరీక్షలకు ఉచిత శిక్షణ కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 21 నుంచి 31వ తేదీ వరకు www.tsbcstudycircles.cgg.gov.in ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

సెప్టెంబర్ 4 నుంచి ఆదిలాబాద్‌లోని రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ నైపుణ్య అభివృద్ధి, శిక్షణ కేంద్రంలో శిక్షణ తరగతులు ప్రారంభించనుండగా 45 రోజులపాటు కొనసాగనున్నట్లు తెలిపారు.

ఫుట్‌బాల్ ఎంపిక పోటీలు వాయిదా

మంచిర్యాల టౌన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21న మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జరగాల్సిన అండర్-14, 17 బాలబాలికల ఫుట్‌బాల్ పోటీలు వర్షం కారణంగా వాయిదా పడ్డట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రేని రాజయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలను తిరిగి ఈ నెల 23న నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

'కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోని పాలకులు'

నస్పూర్: కార్మిక వర్గ ప్రయోజనాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించడం మూలంగా సామాజిక భద్రతను కల్పించలేని హీన స్థితి నెలకొందని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయు) రాష్ట్ర అద్యక్షుడు వీ. కృష్ణ ద్వజమెత్తారు. రెండు రోజుల పాటు జరిగే ఇఫ్టూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం సీసీసీలో శనివారం ప్రారంభమైయ్యాయి. ఈ శిక్షణ తరగతుల కార్యక్రమానికి సభాద్యక్షత వహించిన కృష్ణ మాట్లాడతూ ఏడు దశాబ్దాలుగా పాలకులు కార్మిక చట్టాలను సరిగా అమలు చేయకుండా విస్మరించడం జరుగుతుందని విమర్శించారు. దేశంలో 40 కోట్ల కార్మిక వర్గంలో కేవలం 5 కోట్ల శ్రామికులకు మాత్రమే సమాజిక భద్రత చట్టం అమలు అవుతుందన్నారు. మిగిలిన 35 కోట్ల శ్రమ జీవులకు కార్మిక వేతన చట్టం, ప్రావిడెంట్ ఫండ్, బోనస్, ఐఎస్ఐ, గ్రాట్యుటీ, తదితర చట్టాలు అమలు కాని పరిస్థితి దాపురించిందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సంపత్, ఎస్ఎల్ పద్మ పాల్గొన్నారు.

'హామీలను విస్మరించిన టీఆర్ఎస్ ప్రభుత్వం'

జైపూర్: టీఆర్ఎస్ ప్రభుత్వం హామీలను విస్మరించిందని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మెంచు రమేశ్ ఆరోపించారు. మంచిర్యాల జిల్లా పరిధి ముదిగుంట గ్రామ పంచాయతి కానుకూరు శివారులో గల ప్రభుత్వ మిగులు భూములను నిరుపేదలైన వారికి పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం కానుకూరులో కానుకూరు భూపోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామస్థులతో సమావేశమైన ఆయన రక్షిత అటవీ ప్రాంతంలో కలుపుకున్న సుమారు 1800 ఎకరాల భూమిని గుర్తించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వ పరంగా పంపిణీ చేసిన ఈ భూమిని రక్షిత అటవీ ప్రాంతంలో అక్రమంగా కలుపుకోవడం జరిగిందని, రెవెన్యూ



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి మెంచు రమేశ్

రికార్డుల్లో మిగులు భూములుగా చూపిస్తున్నా స్వాధీనపర్చుకోవడంలో జాప్యం చేస్తున్నట్లు ఆరోపించారు. ప్రభుత్వ పంపిణీ చేయడంతో పాటు పట్టాదార్ పాసు పుస్తకాలు పంపిణీ చేసిన భూముల్లో పంటలు సాగు చేసిన సంధర్భాలను గ్రామస్థులు చెప్పుకొస్తున్నా అధికారులు మాత్రం రక్షిత అటవీ ప్రాంతంలో కలిసిన భూమిని వెలికితీయకపోవడం బాధాకరమని ఆరోపించారు. ఈ విషయమై 20 సంవత్సరాలుగా ఇక్కడి భూముల విషయంలో పోరాటం చేస్తున్నప్పటికీ అధికారులు మాత్రం ఒక్క అడుగు ముందుకు వేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు సంతోష్, ఉపాధ్యక్షులు జైపాల్ సింగ్, భూపోరాట సమితి కన్వీనర్ శ్రీనివాస్, రవి, రాజన్న, వెంకటేశం, ముదనయ్య, మదునక్క తదితరులు పాల్గొన్నారు.

ఇక అంతా డిజిటలైజేషనే!

● కబ్జాలకు కళ్లెం ● సమగ్ర భూ సర్వే కోసం కసరత్తు నేడు ● కలెక్టర్‌లతో సీఎం సమావేశం



వ్యవసాయ సాగు భూములు

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)

గత కొంతకాలం నుంచి పెద్ద ఎత్తున సాగుతున్న భూ కబ్జాల పర్వానికి ఇక శాశ్వతంగా తెరపడబోనుంది. దీనికి తోడుగా అలాగే భూములకు సంబంధించి న్యాయ స్థానాల్లో యేళ్ల నుంచి కొనసాగుతున్న కేసులు కూడా పరిష్కారానికి నోచుకోకున్నాయి. ఒక్క కంప్యూటర్ బటన్ నొక్కగానే సదరు వ్యక్తులకు సంబంధించిన భూమి వివరాలు తెరపైకి రానున్నాయి. దీని కోసం ప్రభుత్వ సమగ్ర భూ సర్వే పేరిట, ఓ పకడ్బందీ ప్రతిష్టాత్మకమైన కార్యచరణ చేపట్టబోతోంది. ముఖ్యంగా రెవెన్యూ రికార్డుల్లోని తప్పులను, లోసుగులను ఆసరాగా చేసుకుంటూ కబ్జా దారులు పెద్ద ఎత్తున భూ ఆక్రమణకు పాల్పడ్డారన్న ఆరోపణలున్నాయి. రికార్డును తల కిందులు చేయడం సులభమే కనుకు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది సహకారంతో జిల్లా వ్యాప్తంగా భూముల వివరాలన్నీ గందరగోళంగా మారాయి. ప్రస్తుతం రెవెన్యూ శాఖల వద్ద ఉన్న రికార్డులకు, వాస్తవ భూముల పరిస్థితులకు ఎక్కడా కూడా పొంతన ఉండదని పేర్కొంటున్నారు. రికార్డుల్లోని లోసుగును పసిగట్టి కొంతమంది ప్రభుత్వ భూములను కాకుండా, పట్టా భూములను సైతం ఆక్రమిస్తున్నారు. భూ భకాసురుల కన్ను ఇలాంటి భూములపై పడిందంటే ఇక ఆ భూ దాహం తీరే వరకు విశ్రమించరు. కాసులకు కక్కుర్తి పడుతున్న కొంతమంది అధికారులు నిబంధనలు పక్కన బెట్టి అడ్డగొలుగా సవరణలు చేస్తున్నారు. కాగా రెవెన్యూ భూ రికార్డులకు సంబంధించి సవరణలు జరగాలంటే సంబంధిత తహసీల్దార్ కార్యాలయం ద్వారా జరగాల్సి ఉంటుంది. ప్రస్తుతం తహసీల్దార్ కార్యాలయాల్లోని కొంతమంది ప్రైవేటు సిబ్బంది అంతా తామై వ్యవహారిస్తూ ఆ రికార్డు తారుమారుకు పాల్పడుతున్నారన్న ఆరోపణలున్నాయి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం ఇక నుంచి రికార్డు డిజిటలైజేషన్ చేపట్టబోతుంది. నెల రోజుల పాటు జరిగే సమగ్ర భూ సర్వే కోసం సంబంధిత అధికారులంతా ఇక పల్లెబాట పట్టనున్నారు. వీరంతా నెల రోజుల పాటు గ్రామంలోనే మకాం వేసి క్షేత్రస్థాయికి వెళ్లి భూముల వివరాలను సేకరించనున్నారు. ఈ ప్రక్రియపై జిల్లా కలెక్టర్‌లకు పూర్తిస్థాయిలో దిశా నిర్దేశం చేసేందుకు సీఎం కేసీఆర్ ఆదివారం హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో భూ సమగ్ర సర్వేకు సంబంధించి పూర్తిస్థాయి కార్యచరణ ఖరారు చేయనున్నారు.

● అధికారుల పల్లెబాట

నెల రోజుల పాటు జరగబోయే సమగ్ర భూ సర్వే గ్రామాల్లో సందడీ నింపడమే కాకుండా కొత్త వివాదాలకు, గొడవలకు దారి తీయనుందంటున్నారు. ముఖ్యంగా ఇప్పటికే వివాదాలు కొనసాగుతున్న భూముల విషయంలో అధికారులు తీసుకునే నిర్ణయాలు గ్రామాల్లో ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందోనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే ఇప్పటికే కోర్టు కేసులున్న భూముల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటారోనంటున్నారు. నెల రోజులు అధికారులు తమకు కేటాయించిన పల్లెల్లోనే మకాం వేసి పాత రికార్డులు, నక్షాలతో ఈ సర్వే నిర్వహించనున్నారు. గ్రామంలో అందుబాటులో లేని వారికి నెల రోజుల అవకాశం ఉంటుంది. ఇక ఒక్క ఎకరం భూమి కూడా రికార్డుల నుంచి తప్పించుకొని పరిస్థితి ఏర్పడబోతుంది.

● ఆధునిక హంగులతో సర్వే

సమగ్ర సర్వేను పాత పద్దతులతో కాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చేపట్టబోతున్నారు. పాత రికార్డు ఆధారంగా కొత్త రికార్డులను తయారు చేసి వెంటనే ఆ భూములకు సంబందించిన అన్ని రకాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. ఒక గ్రామానికి చెందిన భూముల వివరాలన్ని ఆన్‌లైన్ కాగానే కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాను జారీ చేయనున్నారు. కాగా ఆయా గ్రామాల భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. మొత్తం రికార్డుల డిజిటలైజేషన్ తరువాత సంబంధిత రెవెన్యూ అధికారులకు పాస్‌వర్డ్‌ను అందించనున్నారు. ఈ పాస్‌వర్డ్ ఆధారంగా డిజిటలైజేషన్ పూర్తయిన రికార్డులను తెలుసుకునే అవకాశం ఉంటుంది. డిజిటల్ రికార్డును తారుమారు చేసే అవకాశం ఉండదు గనుకు రెవెన్యూ శాఖపై ఈ భూముల భారం కొంత మేరకు తగ్గనుందంటున్నారు.

● రికార్డుల గందరగోళానికి తెర

ఇప్పటి వరకు కాగితాలపైనే భూముల లెక్కా పత్రాలను నమోదు చేస్తున్నారు. ఇటీవల కంప్యూటరీకరణ జరిగినప్పటికీ ఇది పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. దీంతో కొంతమంది భూ దళారులు రెవెన్యూ సిబ్బందితో మిలాఖత్ అయి కాగితాలపై ఉన్న రికార్డులను తారుమారు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఇలాంటి వ్యవహారాల కారణంగా చాలా చోట్ల భూ వివాదాలు కొనసాగుతున్నాయి. అలాగే యేళ్ల నుంచి న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి వస్తుందంటున్నారు. భూ సమగ్ర సర్వేతో ఇలాంటి గందరగోళానికి శాశ్వతంగా తెరపడబోనుందంటున్నారు. రికార్డులన్ని పక్కాగా నమోదు కాబోతున్నాయి. భూముల యాజమానులు ఎవరో అనే అంశం తేలిపోనుంది.

● కలెక్టర్‌లకు దిశా నిర్ధేశం

ఈ సమగ్ర భూ సర్వే నిర్వహణపై జిల్లా కలెక్టర్‌లకు సొంతంగా సీఎం కేసీఆర్ దిశా నిర్ధేశం చేయనున్నారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లు, సమస్యలను అధిగమించేందుకు ఈ సమావేశంలో పరిష్కార మార్గాలను అన్వేషించనున్నారు. అయితే ఈ సర్వేకు సంబందించిన స్పష్టమైన షెడ్యూల్ కలెక్టర్‌ల సమావేశం తరువాత అదికారింగా ప్రకటించనున్నట్లు చెబుతున్నారు.

జడ్పీ ఖజానా ఖాళీ!

● మూడేళ్లుగా నిలిచి పోయిన నిధులు ● స్పందించకుంటే మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధమని జడ్పీటీసీల ప్రకటన

(ఆంధ్రజ్యోతి - ఆదిలాబాద్)

గ్రామీణ అభివృద్ధికి వేదికగా నిలిచే జిల్లా ప్రజా పరిషత్ నిధుల కొరతతో నిర్వీర్యమవుతోంది. గత మూడేళ్లుగా జడ్పీకి రావాల్సిన నిధులు నిలిచి పోవడంతో ఖజానా ఖాళీగా మారుతుంది. ఉమ్మడి జిల్లా జనాభా ప్రాతిపధికన ప్రభుత్వం కేటాయించే తలసరి నిధులు కూడా సక్రమంగా అందడం లేదు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లా గ్రామీణ జనాభా 22లక్షల 35వేల 071 మంది ఉన్నారు. ఈ లెక్కన తలసరిగా జిల్లా ప్రజా పరిషత్‌కు రూ.4 చొప్పున రూ.89లక్షల 40వేల 284 నిధులను కేటాయించాల్సి ఉంటుంది. కాని ఈ కేటాయింపులను కూడా ప్రభుత్వం పక్కన పెడుతుంది.అలాగే స్టాంప్ డ్యూటీలు, రిజిస్ట్రేషన్లు, మైన్స్ అండ్ మినరల్స్‌పై 25 శాతం వాటా నిధులను జడ్పీకి కేటాయించాలి. ప్రతీ సంవత్సరం మూడు నెలలకు ఒక సారి యేడాదిలో నాలుగు సార్లు సాధారణ నిధులను విడుదల చేయాల్సిన ప్రభుత్వం యేడాదిలో ఒకటి, రెండు సార్లు మాత్రమే నిధులను విడుదల చేస్తుంది. ఇలా నామ మాత్రంగానే సాధారణ నిధులను కేటాయించడంతో కార్యాలయ నిర్వాహణ, సమావేశాల ఏర్పాటుకే పరిమితం కావాల్సి వస్తుంది. దీంతో గ్రామాల అభివృద్ధి పనుల ఊసేత్తక పోవడంతో పల్లె ప్రగతి కుంటు పడుతుంది. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఒక్క నయాపైసా కూడా జడ్పీటీసీలకు అందడం లేదు. ఉమ్మడి జిల్లా విభజన తర్వాత ఈ ప్రాదేశిక సభ్యుల పరిస్థితి మరీ దయనీయంగా మారుతోంది. ఆప్యాయంగా పలకరించిన అగ్రనేతలు సైతం జిల్లాలు విడిపోవడంతో పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల్లో చులకన భావంతోపాటు ప్రభుత్వానికి పట్టింపు కరువవడంతో కేవలం ఉత్సవ విగ్రహాలుగానే జడ్పీటీసీల పరిస్థితి మారిందంటున్నారు. ఇప్పటికే వీరంతా నిధులు విధులపై స్పష్టత ఇవ్వాలంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేక పోవడంతో శుక్రవారం జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో నిరసన తెలిపి వచ్చే సమావేశం లోపు ప్రభుత్వం స్పందించకుంటే మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని ప్రకటించారు.

● నిలదీస్తుంటే నీళ్లు మింగుతున్నారు..

ఏదో అడపాదడపగా గ్రామాల్లో పర్యటిస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజలు నిలదీస్తుంటే.. నీళ్లమింగుతున్నారు. నిధులు లేక, ముఖం చాటేస్తున్నారు. స్థానిక సంస్థల్లో కీలకంగా వ్యవహరించే జడ్పీటీసీ సభ్యులకు ఎలాంటీ నిధులు అందకపోవడంతో పల్లె అభివృద్ధికి ఆటంకంగా మారుతోంది. దీంతో జడ్పీటీసీల వ్యవస్థపై నీలినీడలు అలుముకుంటున్నాయి.

● నిధులు లేక నిలిచిపోతున్న అభివృద్ధి

ఎన్నికల్లో ఎన్నో హామీలను గుప్పించి గెలుపొందిన ప్రాదేశిక సభ్యులకు నిధులు అందకపోవడంతో గ్రామాల అభివృద్ధి పూర్తిగా నిలిచిపోతుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం అందించే బీఆర్‌జీఎఫ్ నిధులను ఎత్తివేసి నేరుగా గ్రామపంచాయతీలకే అందించడంతో సభ్యులకు నిధులు సమకూరడంలేదు. అలాగే టీఎఫ్‌సీ నిధులను గ్రామపంచాయతీలకు 50శాతం, మండల పరిషత్‌లకు 30 శాతం, జిల్లా పరిషత్‌లకు 20 శాతం నిష్పత్తిలో అందజేసేవారు. ఈ నిధులు కూడా పూర్తిగా పంచాయతీలకే అందుతున్నాయి. అరకొరగా అందే ఎస్‌ఎఫ్‌సీ నిధులు కూడా క్రమంగా రావడంలేదు. 2014 -15 వరకు అందిన 13వ ఆర్థిక సంఘం నిధులు 2015-16 నుంచి 14వ ఆర్థిక సంఘం నిధులు కూడా పూర్తిగా నిలిచి పోయాయి. కొన్ని సందర్భాల్లో సమావేశాలను సభ్యులు పార్టీలకు అతీతంగా బహిష్కరిస్తూ నిరసన తెలుపుతున్నారు. ఎలాంటి బాధ్యతలు లేకుండానే తమను సమావేశాలకే పరిమితం చేయడం ఎంత వరకు సమంజసమని నిలదీస్తున్నారు. జిల్లాలో ఏ ఒక్క జడ్పీటీసీ సభ్యుడు ప్రభుత్వ తీరుపై సంతృప్తిని వ్యక్తం చేయక పోవడం గమనార్హం.

● దయానీయంగా ప్రాదేశిక సభ్యుల పరిస్థితి

అభివృద్ధి నిధులను ప్రభుత్వం అందజేయకపోవడంతో ప్రాదేశిక సభ్యుల పరిస్థితి మరీ దయానీయంగా మారుతోంది. ఎన్నికల్లో లక్షలు వెచ్చించి గెలుపొందిన సంతృప్తి లేదంటున్నారు. ప్రభుత్వం గౌరవ వేతనాన్ని పెంచినా నెలవారిగా అందకపోవడంతో జేబు ఖర్చులకు కూడా ఇబ్బంది పడాల్సి వస్తుందంటున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే జడ్పీటీసీలు ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ తమ స్వంత పనులకే పరిమితమవుతున్నారు. స్థిరాస్తులను సైతం అమ్మేస్తూ అప్పులు తీర్చుకునే పరిస్థితులు ఎదురవుతున్నాయని, అధికార, ఇతర పార్టీల సభ్యులు ప్రభుత్వ తీరుపై తీవ్ర అసహానానికి గురవుతున్నారు.

గ్రామాలల్లో తిరుగలేకపోతున్నాం

● ఏమాజీ, జడ్పీటీసీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు



ప్రభుత్వం నుంచి నిధులు రాక గ్రామాలల్లో తిరుగలేకపోతున్నాం. జడ్పీటీసీ పదవి ఉత్సవ విగ్రహంలా మారిపోయింది. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేకపోతున్నాం. ప్రభుత్వం జడ్పీటీసీలను పట్టించుకోక పోవడంతో గెలిపించిన ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నాం. గ్రామ పంచాయతీలకు ఇస్తున్నట్లు నేరుగా జడ్పీటీసీలకు కూడా నిధులు ఇస్తే అభివృద్ధి చేసే అవకాశం ఉంటుంది.

ప్రజలు నిలదీస్తే సమాధానం చెప్పలేకపోతున్నాం

● నారాయణ, జడ్పీటీసీ సభ్యులు, బజార్‌హత్నూర్



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజలు నిలదీస్తే సమాధానం చెప్పలేకపోతున్నాం. గతంలో అందించే బీఆర్‌జీఎఫ్, 14వ ఆర్థిక సంఘం నిధులు, ఆర్ఆర్ఎం గ్రాంట్లు, సీనరైజ్ చార్జీస్ వంటి నిధులను కూడా ప్రభుత్వం ఇవ్వకపోవగా, 29 అధికారాలను జడ్పీ, మండల పరిషత్ అధికారులకే బదలాయించడంతో ఉత్సహ విగ్రహాలుగా ఉండాల్సిన దుస్థితి నెలకొంది.

పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి

● మహిళా శిశు సంక్షేమ శాఖ చైర్మన్ కస్తాల ప్రేమ

ఆదిలాబాద్‌టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రంలోని ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోషహాకార పదార్థాలను అందిస్తుందని పిల్లలకు బాధ్యత అంగన్‌వాడీ ఉద్యోగులపై ఉందని ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా శిశుమహిళా సంక్షేమ శాఖ చైర్ పర్సన్ కస్తాల ప్రేమల అన్నారు. శనివారం స్థానిక సుందరయ్య నగర్ అంగన్‌వాడీ కేంద్రం-1 లో అంగన్‌వాడీ టీచర్ కె.రాధాకు గ్యాస్ సిలెండర్‌ను అందజేశారు. పిల్లలకు నీళ్లు తాగేందుకు ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు ద్వారా 122 గ్లాసులు వచ్చాయని, అంగన్‌వాడీలు ఇన్ని రోజులుగా కట్టేల పొయ్యితో ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఇకపై ఇబ్బందులుండవన్నారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలన్నారు. ఆరోగ్యలక్ష్మి పథకంలో ఒక పూట సంపూర్ణ భోజనం అందించకుంటే అంగన్‌వాడీ ఉద్యోగులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో హసీనాబేగం తదితరులు పాల్గొన్నారు.

'భారత సంస్కృతి వారసత్వ వనరుల సీడీ, పుస్తకావిష్కరణ'



మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారిణి ప్రణీత

కడెం: కడెం జడ్పీ హైస్కూల్‌లో భారత సంస్కృతి వారసత్వ వనరుల సీడీ, పుస్తకాలను డీఈవో ప్రణీత ఆవిష్కరించారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు వడ్నాల వేణుగోపాల్ జిల్లాలోని సీసీఆర్‌టీలో 20 రోజుల శిక్షణ పొంది అక్కడి నుంచి తీసుకచ్చిన పుస్తకాలను, సీడీలను పాఠశాలలో అందజేశారు. భారత సంస్కృతి రక్షించుకోవాలని ఆమె అన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయుడు వేణుగోపాల్ విద్యార్థులకు సంస్కృతి గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయురాలు విజయస్వప్న, ఎస్ఎంపీ చైర్మన్ గంగాధర్ పాల్గొన్నారు.

రేపే పొలాల అమావాస్య.. ఎడ్లకు పూజలు

● ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేకం.. సన్నద్ధమవుతున్న రైతన్నలు





ఎడ్లను అలంకరించి, ఆలయాల చుట్టూ ప్రదక్షిణ చేయిస్తున్న రైతులు (ఫైల్)

బోథ్: పొలాల అమావాస్య పండుగను తెలంగాణ రాష్ట్రం ఆదిలాబాద్ జిల్లాలో ఈ ప్రాంత రైతులు ఘనంగా జరుపుకుంటారు. పొరుగునే ఉన్న మహా రాష్ట్ర రైతులతో జిల్లా రైతులు పోటీపడేలా ఈ వేడుకలు ఘనంగా జరుగుతాయి. జిల్లాలోని గిరిజన గ్రామాల్లో వ్యవసాయాన్ని నమ్ముకొని జీవించే రైతులు తప్పని సరిగా ఎడ్లతో అనుబంధం ఉంటుంది. ముఖ్యంగా గిరిజన రైతులు పండుగకు ఒక రోజు ముందుగా ఉప్పులు పండుగ పేరుతో కాడెద్దులను శుభ్రంచేసి వాటి నాలుకను ఉప్పుతో శుభ్రం చేస్తారు. పండుగ రోజు తెల్లవారుజాము నుంచే రైతులు తమ ఎడ్లను వివిధ రకాలైన జున్‌లు, బెలూన్‌లతో అలంకరణ చేస్తారు. కొమ్ములకు రంగులు వేస్తారు. కొత్తముకుతాడు, కొత్త పగ్గం తాడును చేత పట్టుకొని ఎడ్లపై చిన్న దెబ్బ కూడా వేయకుండా గ్రామంలోని హనుమాన్ ఆలయం చుట్టూ ప్రదక్షిణలుచేస్తారు. ఐదు ప్రదక్షిణలు చేసిన అనంతరం హనుమాన్ ఆలయ ప్రాంగణంలోని నంది విగ్రహం వద్ద కొబ్బరి కాయలు కొడతారు. ఇంటికి రాగాను పిల్లాపాపలతో కలిసి ఎడ్లను పూజిస్తారు. అనంతరం ఎడ్లకు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు.

మొదటి పంట వచ్చే వేళ..

పొలాల పండుగ నాటికి రైతులు వేసిన తొలి పంట పెసర చేతికి వచ్చే సమయం. గతంలో ప్రతీ రైతు వాణిజ్యం పంటను కాకుండా ఆహార ధాన్యమైన పెసర పటంను కొంత భాగంలో వేసేవారు. ఆ పంట పొలాల ఆమావాస్య సమయంలో చేతికి వస్తుంది. ఆ పంటను రైతులు అమ్మికొని పండుగ సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చేది. కాలక్రమేణా ఆహార పంటలకు బదులు వాణిజ్య పంటలైన పత్తి, సోయాబిన్ తదితరాల వైపు రైతులు పరుగులు తీయడంతో చిరుధాన్యాలు కనుమరుగవుతున్నాయి.

శివపార్వతులకు ఇష్టమైన రోజు

పొలాల అమావాస్య శివపార్వతులకు ఎంతో ఇష్టమైన రోజని రైతులు నమ్ముతారు. వ్యవసాయంలో చేదోడుగా ఉండే ఎడ్లను నంది స్వరూపంగా భావించి పూజలు చేస్తారు. ఆరుగాలం కష్టాన్ని నమ్ముకునే రైతు తనకు అండగా నిలిచే కాడెద్దులను అందంగా అలంకరించి పూజించడం ప్రత్యేకత. రోజు నందిని పూజిస్తే శివపార్వతులు ఆనందపడుతారని రైతుల నమ్మకం. ఆ రోజున ఎడ్లను సుందరంగా అలంకరించి వాటిని ఒక్క దెబ్బ కూడా వేయకుండా ఊరంతా తిప్పుతూ ఊరేగింపు చేస్తారు.

పాలేర్లకు సంతోషమే..

వ్యవసాయంలో కాడెద్దులను అమూల్యమైన సొంత ఆస్తిగా భావించే పాలేర్లు కూడా సైతం పండుగ రోజున సందడి చేస్తారు. రైతులు తమ వద్ద పనిచేసే పాలేర్లను కుటుంబ సమేతంగా పిలిచి కొత్త దుస్తులు ఇచ్చి, భోజనాన్ని పెట్టడం ఆనవాయితీ.

తగ్గిన కాడెద్దులు..

వ్యవసాయ రంగంలో కీలక పాత్ర పోషించే ఎద్దుల ధరలు పెరిగిపోవడం, మరోవైపు పశుపోషణ భారం కావడంతో రైతులు వాటిని సాకటంలో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో యంత్రాల వినియోగం పెరిగిపోయంది. పండుగ నాటికి రైతులు ఎద్దులను అద్దెకు తెచ్చుకోవడమో.. లేక మట్టితో చేసిన ఎద్దులకే అలంకరణలు, నైవేద్యాలు పెట్టడమో జరుగుతోంది. శ్రావణమాసం చివరి రోజు ముగియగానే పొలాల ఆమావాస్య రావడంతో ఆ రోజు తెల్లవారిన తరువాత రైతులు బోడిగ పేరుతో పండుగను జరుపుకుంటారు.

మూడు రోజుల పండుగ..

ఒక రోజు ఉప్పుల పండుగ, అనంతరం పొలాల, మరుసటి రోజు బొడిగె పేరుతో జిల్లాలో మూడు రోజుల పాటు పండుగను జరుపుకోవడం ఆనవాయితీ. శ్రావణ మాసంలో నెల రోజులూ పూజలతో గడపడంతో రైతులు మాంసాహారానికి దూరంగా ఉంటారు. శ్రావణ మాసం ముగిసి పొలాల అమావాశ్య తరువాత నుంచి భాద్రపదం ప్రారంభం కావడంతో బొడిగ పండుగను జరుపుకుని తిరిగి మాంసాహారం తీసుకోవడం ప్రారంభిస్తారు.

నేడు టీపీఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

ఉట్నూర్: ఈ నెల 20న 'నిన్న, నేడు, రేపు- తెలంగాణ' అనే అంశంపై స్థానిక ప్రెస్ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రజా ఫ్రంట్ తెలిపింది. శనివారం ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రామారావు, గ్రామీణ పేద సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతావత్ రాందాస్, డీఎస్‌వో రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజేందర్ విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో మౌలిక సమస్యలు పరిష్కారం అవుతాయని, హక్కులు కాపాడతారని, వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని, విద్య, వైద్యం, రవాణ, సంక్షేమం, చేతి వృత్తుల రక్షణ, తాగునీరు, సాగునీరు లభించడంతో పాటు సామాజిక అనిచివేతదాడులు ఆగుతాయన్న ఆకాంక్షలతోనే ప్రజలు త్యాగాలకు వెరవకుండా ఉద్యమాలలో పాల్గొన్నారని అన్నారు. అయితే కొత్త రాష్ట్రంలో కొత్త పాలకులు ప్రజల ఆకాంక్షలను నేరవేర్చడం లేదన్నారు. అందువల్లే ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. మేధావులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, కుల సంఘాలు, నాయకులు, ప్రజాస్వామికవాదులు హాజరు కావాలన్నారు.

వాన వాన వందనం..

● జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు
ఉట్నూర్‌లో అత్యధికంగా 29 మిల్లీ మీటర్లు.. పైర్లకు ప్రాణం.. రైతుల హర్షం







జిలా కేంద్రలో ఎడతెరపిలేని వర్షంతో వ్యాపారాలు బంద్.. ఇళ్లకు తిరిగి వెళుతున్న విద్యార్థులు.. కుండపోత వానతో పగలే చీకట్లు కమ్ముకుంటున్న దృశాలు..

(ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్)

నెల రోజులుగా పత్తాలేని వరుణుడు రైతుల ప్రార్థనలను ఆలకించాడేమో.. శుక్రవారం రాత్రి నుంచి జిల్లా వ్యాప్తంగా తన కరుణచూపాడు. శనివారం తెల్లవారు జామునుంచి అలరించిన చిరుజల్లులు.. మధ్యాహ్నం 1 గంట నుంచి దాదాపు గంటన్నర సేపు భారీ వర్షం కురిసింది. సాయంత్రం వరకు ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. ఉట్నూర్ మండలంలో అత్యధికంగా 29 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. జైనథ్ మండలంలో అత్యల్పంగా 2.8 మిల్లీమీటర్ల వర్షం పడింది. బేల మండలంలో 4.6 మిల్లీమీటర్లు, నార్నూర్ మండలంలో 8.6 మిల్లీమీటర్లు, ఇంద్రవెల్లిలో 7.0 మిల్లీమీటర్లు, గుడి హత్నూర్‌లో 8.2 మిల్లీమీటర్లు, ఆదిలాబాద్ అర్బన్ పరిధిలో 6.6 మిల్లీమీటర్లు, తాంసి మండలంలో 9.2 మిల్లీమీటర్లు, తలమడుగులో 6.4 మిల్లీమీటర్లు, బజార్‌హత్నూర్ 12.4 మిల్లీమీటర్లు, బోథ్‌లో 6.8 మిల్లీమీటర్లు, నేరడిగొండ మండలంలో 7.8 మిల్లీమీటర్లు, ఇచ్చోడ మండలంలో 9.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జిల్లాలో ప్రధానంగా సాగయ్యే పత్తి, సోయా, కంది మెట్ట పంటలకు ఎంతో ప్రయోజనం కలిగింది. ఈ వర్షానికి చెరువులు, కుంటలు ప్రాజెక్టులోకి స్వల్పంగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఈ సీజన్‌లో ఇంత వర్షం కురడం ఇదే మొదటిసారి. మరికొద్ది రోజులు ఇలగే ఉంటే ఖరీఫ్ పంటలు గట్టెక్కినట్లేనని అన్న దాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్పందించిన విద్యుత్ అధికారులు

ఎస్సీ కాలనీలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



ఎస్సీ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నార్నూర్: మండలంలోని తాడిహత్నూర్ ఎస్సీ కాలనీ వాసుల ఇక్కట్లు తీరాయి. 'ఎస్టీ కాలనీలో వారం రోజులుగా అంధకారమే' అన్న శీర్షికన శనివారం 'ఆంధ్రజ్యోతి'లో కథనం రావడంతో విద్యుత్ శాఖ ఇంజనీరు శంకర్ స్పందించారు. సిబ్బందితో హుటాహుటిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. కరెంటు సమస్యను నివారిస్తామని లైన్‌మెన్ వెంకటేష్ తెలిపారు. దీంతో తమ సమస్య పరిష్కారమైందంటూ సేవాలాల్ యువజన సంఘం వారు 'ఆంధ్రజ్యోతి'కి కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగులు, జర్నలిస్టుల కోసం

త్వరలో వెల్‌నెస్ సెంటర్: డాక్టర్ పద్మ



మాట్లాడుతున్న ఆరోగ్యశ్రీ సీఈవో డాక్టర్ పద్మ

ఆదిలాబాద్‌టౌన్: ఉద్యోగులు, జర్నలిస్టుల కోసం జిల్లా కేంద్రంలో వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు సదుపాయాలను, భవనాలను పరిశీలించామని త్వరలో ఏర్పాటు చేస్తామని ఆరోగ్యశ్రీ సీఈవో డాక్టర్ పద్మ తెలిపారు. అన్నారు. శనివారం రిమ్స్ డైరెక్టర్‌ను కలిసి వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి కావాల్సిన భవనాలు, సౌకర్యాలపై చర్చించారు. జిల్లాలోని ఉద్యోగులు, జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేసిన ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సౌకర్యాలు అందించడానికి రిమ్స్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న క్వార్టర్స్‌లో ఏర్పాటు చేయడానికి సుముఖంగా ఉన్నామని, దసరా పండుగకు వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఉద్యోగులకు, జర్నలిస్టులకు వైద్య సేవలు అందించడం ప్రారంభిస్తామని ఆమె వివరించారు. ఉద్యోగులు, జర్నలిస్టులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు అందించాలని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఆదేశాలిచ్చారన్నారు. ఈ సందర్భంగా రిమ్స్ సంచాలకులు డాక్టర్ అశోక్ మాట్లాడుతూ కేంద్రం ఏర్పాటుకు సహకరిస్తామన్నారు. టీఎన్‌జీవో అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ ఈ సెంటర్ ఏర్పాటు వలన ఉద్యోగులు, జర్నలిస్టులు వారిపై ఆధారపడిన వారందరికి వైద్య సేవలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ సిబ్బంది, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ యూనిట్లు పెంచాలని మంత్రికి వినతి



మంత్రికి వినతి పత్రం అందిస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

ఆదిలాబాద్ టౌన్: జిల్లాలో నిరుపేద ఎస్సీ లబ్ధిరులు వేల సంఖ్యలో ఉన్నారని వారికి సరిపడ యూనిట్లను ఎస్టీ కార్పొరేషన్ మంజూరు చేయలేదని మంత్రి జోగు రామన్నకు టీఎమ్మార్పీఎస్ నాయకులు విన్నవించారు. అర్హులైన వారందరికి న్యాయం జరిగేలా చూసేందుకు అదనంగా యూనిట్లు మంజూరు చేయించాలని వారు కోరారు. శనివారం మంత్రి రామన్నకు ఇచ్చిన ఆ వినతి పత్రంలో వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ నిరుద్యోగ యువతి యువకులకు రుణాల యూనిట్లను మంజూరు చేసిందన్నారు. జిల్లాలోని 18 మండలాలకు కేవలం 480 యూనిట్లే మంజూరు చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 3009 మంది ఆన్‌లైన్‌లో రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్ కుమార్, అధికార ప్రతినిధి నక్క రాందాస్ పాల్గొన్నారు.

'స్ఫూర్తి'దాయకం..





యోగా విన్యాసాలు చేస్తున్న స్ఫూర్తి

» యోగాలో మంచిర్యాల చిన్నారి ప్రతిభ..
» జిల్లా స్థాయిలో గోల్డ్‌మెడల్
» రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం
» జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన 'స్ఫూర్తి'

మంచిర్యాల క్రైం : మంచిర్యాల పట్టణానికి చెందిన ఎనగండుల స్ఫూర్తి యోగాలో ప్రతిభ కనబరుస్తోంది. మంచిర్యాల జిల్లా 13వ బెటాలియన్‌లో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో స్ఫూర్తి ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్ సాధించింది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో రెండో స్థానంలో నిలిచింది. యోగాతో పాటు తైక్వాండోలోనూ స్ఫూర్తి తన ప్రతిభను చాటుకుంటోంది.



తల్లిదండ్రులతో స్ఫూర్తి

మంచిర్యాల పట్టణం చింతపండువాడకు చెందిన స్ఫూర్తి కార్మెల్ కాన్వెంట్ స్కూల్‌లో ప్రస్తుతం ఐదో తరగతి చదువుతోంది.

మంచిర్యాల పట్టణానికి చెందిన ఎనగండుల భీమేశ్-శోభారాణిల కూతురు స్ఫూర్తి. చిన్నప్పటినుంచే టీవీ ప్రోగ్రాంలను ఆసక్తిగా తిలకించేది. టీవీలో వచ్చిన విన్యాసాలను అచ్చంగా చేసేది. యోగాపై స్ఫూర్తికున్న ఆసక్తిని తండ్రి భీమేశ్ గమనించి యోగా గురువైన మెండ శ్రీనివాస్ వద్ద శిక్షణ ఇప్పించాడు. మంగళి వృత్తి చేసుకునే భీమేశ్ ఆర్థికంగా స్థోమత లేకపోయినా కష్టపడి కూతురికి శిక్షణ ఇప్పించాడు. యోగా గురువుతో పాటు కార్మల్ పాఠశాల అధ్యాపకులు చిన్నారిని ప్రోత్సహించారు. మంచిర్యాల జిల్లా 13వ బెటాలియన్‌లో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో స్ఫూర్తి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో రెండో స్థానంలో నిలిచింది.

● **ఒలంపిక్ స్థాయికి ఎదగాలని ఉంది..**

- ఎనగండుల స్ఫూర్తి, యోగా క్రీడాకారిణి

జిల్లా స్థాయిలో కాకుండా తైక్వాండో, యోగాలో అంత ర్జాతీయ స్థాయి, ఒలంపిక్ స్థాయిలో రాణించాలని ఉంది. పీవీ సింధూ, సానియా మిర్జా, పీటీ ఉషా, మిథాలి రాజ్‌లను ఆదర్శంగా తీసుకున్నాను. అమ్మానాన్నలు, యోగా గురువులు, స్కూల్ టీచర్లు ప్రోత్సహించడం వల్లనే ఇవన్నీ సాధించగలిగాను.



యోగా రాష్ట్రస్థాయి పోటీల్లో బహుమతిని అందుకుంటున్న ఎనగండుల స్ఫూర్తి

ఘాటెక్కిన ఉల్లి




ఉల్లిని తూకం వేస్తున్న రిటేల్ వ్యాపారి

» రూ.30కి చేరిన కిలో ధర
» తగ్గిన దిగుబడులతో ఇక్కట్లు
» మహారాష్ట్ర నుంచి అరకొరగా దిగుమతులు

భైంసా: మార్కెట్‌లో ఉల్లి ధర ఘాటెక్కింది. కూరగాయల మాదిరిగానే ఉల్లి ధర అమాంతంగా రెట్టింపు స్థాయిని దాటిపోయింది. వారం రోజుల క్రితం రూ.8 నుంచి రూ.12ల మధ్య లభ్యమైన కిలో ఉల్లి ధర ఇప్పుడు ఏకంగా రూ.30లకు చేరుకుంది. నింగినంటిన నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలతో బెంబేలెత్తిపోతున్న వినియోగదారులు ఇప్పుడు అదే జాబితాలో ఉల్లి చేరడంతో విలవిల్లాడుతున్నారు. స్థానికంగా దిగుబడులు లేకపోవడం, మహారాష్ట్ర నుంచి దిగుమతి చేసుకుంటుండటం మూలంగానే ధర పెరిగిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల మూలంగా అక్కడ కూడా దిగుబడులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. దీంతో ధర రెట్టింపు స్థాయిని దాటిందని, మరో వారం రోజుల్లో మరింతగా పెరిగే పరిస్థితులు ఉన్నాయని హోల్ సేల్ వ్యాపారులు పేర్కొంటున్నారు. ఉల్లి డిమాండ్ మేరకు సరఫరా లేకపోవడం మూలంగా సమస్య ఏర్పడుతోందని వారు తెలిపారు. గతంలో అనుకూలమైన వాతవరణం ఉండడంతో కిరాణ దుకాణాలు ఉల్లి సంచులతో నిల్వలతో కళకళలాడేవి. ప్రస్తుతం ఉల్లి కొరతతో దుకాణాల్లో ఉల్లి సంచుల నిల్వలు కూడా తగ్గాయి. ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని సబ్సిడీపై ఉల్లిని అందించాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు.



ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

-నిజాం ఇందిరా, గృహిణి, భైంసా



తీవ్ర వర్షాభావ పరిస్థితుల మూలంగా ప్రస్తుతం అన్ని రంగాల్లోనూ ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయి. ఉపాధి లేకుండా పోతోంది. నగదు సమస్య నెలకొని ఉంది. ఈ పరిస్థితుల్లో ప్రజల ఇక్కట్లను తొలగించేందుకు నింగినంటిన నిత్యావసర, కూరగాయల ధరలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి. పెరిగిన ఉల్లి ధరతో కోయకుండానే కళ్లలో నీళ్లు వస్తున్నాయి.

సబ్సిడీపై ఉల్లిని అందించాలి

-రాణి చందులాల్, మున్సిపల్ కౌన్సిలర్, భైంసా



ప్రభుత్వమే ఉల్లిగడ్డను సబ్సిడీపై తీసుకుని ప్రజలకు అందించాలి. ఉల్లిగడ్డ మార్కెట్‌లో రూ.30 నుంచి రూ.32 పలుకుతోంది. ఇది వరకు రూ.10లకే ఇచ్చేవారు. ప్రతి రోజు ఉల్లిగడ్డ లేనిదే కూరలు చేయలేం. ప్రభుత్వం గుర్తించి ఉల్లిగడ్డలు సబ్సిడీపై అందించాలి. రాష్ట్ర సర్కార్ మార్కెట్లో ఉల్లి కొరత నెలకొనకుండా చర్యలు తీసుకోవాలి.

డిమాండ్ మేర సరఫరా లేదు..

-షేక్ వహీద్, హోల్ సేల్ వ్యాపారి



దిగుబడులు అంతంత మాత్రంగానే ఉండటం మూలంగా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న మేర ఉల్లి సరఫరా కావడం లేదు. ఈ కారణంగానే ఉల్లి ధర విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం సరకు రావడం తగ్గింది. పూర్తి స్థాయిలో సరుకు వస్తేనే మార్కెట్‌లో ఉల్లిగడ్డ ధర తగ్గుతుంది.

కాస్త నిర్లక్ష్యం..

ప్రమాదాలకు ఆస్కారం..



సౌండ్ స్పీకర్లు



భైంసాలోని నర్సింహానగర్ కాలనీలో సిద్ధం చేస్తున్న వినాయక మండపం

» వినాయక మండపాల వద్ద జాగ్రత్తగా ఉండాలని పోలీసుల సూచన
» విద్యుత్ కనెక్షన్ల విషయంలో అప్రమత్తత అవసరం

వినాయక చవితి వేడుకలు ఐదు రోజుల్లో ప్రారంభం కానున్నాయి. వేడుకల్లో సంస్కృతి, సంప్రదాయాలు, భక్తిభావాలు వెల్లివిరియడానికి వినాయక మండలిలు సిద్ధమవుతున్నాయి. గత సంవత్సరం జిల్లాలో 2 వేల వరకు విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ యేడాది గణనాథుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వేడుకల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. ఈ క్రమంలో వినాయక చవితి వేడుకల్లో భక్తితో పాటు మండపాల వద్ద భద్రత కూడా ముఖ్యం. అడుగడుగున ప్రమాదాలు పొంచి ఉంటాయి. ప్రమాదాల నివారణకు ముందు జాగ్రత్త చర్యలు తప్పనిసరిగా పాటించాలి. ❖ భైంసా



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు

● మండపాల నిర్మాణంలో జాగ్రత్తలు



- ❖ మండపాల నిర్మాణాన్ని మండలిల సభ్యులు విశాల ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవాలి
- ❖ తడికెలు, గుడ్డలకు బదులుగా ఆస్‌బెస్టాస్ రేకులతో ఏర్పాటు చేసుకోవడం మంచిది. వీటి మూలంగా అగ్ని ప్రమాదాల తీవ్రత తగ్గుతుంది. వర్షానికి విగ్రహాలు తడుకుండా ఉంటాయి.
- ❖ రద్దీ అధికంగా ఉండే మండపాల వద్ద కాలనీవాసులు, భక్తులు దర్శించుకొని వెళ్లేలా ఏర్పాట్లు ఉండాలి.
- ❖ విద్యుత్ అవసరాల కోసం వినియోగించే పరికరాలు, తీగలు ఇతరత్రా వస్తువులన్నీ ఐఎస్ఐ మార్కు కలిగిన వాటినే వినియోగించాలి.
- ❖ దర్శనానికి వచ్చే భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేసి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలి.
- ❖ వినాయక విగ్రహాల వద్ద ఏర్పాటు చేసే దీపాల నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలి.
- ❖ మండపాల సమీపంలో పెట్రోల్, కిరోసిన్, గ్యాస్ సిలిండర్లను ఉంచరాదు.
- ❖ మండపాల వద్ద సరిపడా ఇసుక, నీరు,అగ్ని నిరోధక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలి.
- ❖ పోలీసు, అగ్నిమాపక, విద్యుత్, వైద్యాధికారి సెల్ నెంబర్లను ఉంచుకోవాలి.
- ❖ వినాయక మండపాల వద్ద రాత్రి సమయాల్లో పెద్ద శబ్దంతో మైకులు పెట్టి పరిసర ప్రాంత వాసులకు ఇబ్బందులు కలుగకుండా చూడాల్డి.

నిబంధనలు పాటించాలి..

-అందే రాములు, భైంసా డీఎస్పీ

వినాయక మండలిల సభ్యులు విగ్రహ ప్రతిష్ఠాపన ప్రక్రియలో పోలీసు శాఖ రూపొందించిన నిబంధనలను పాటించాలి. ముందుగా పట్టణ పోలీసు స్టేషన్ నుంచి అనుమతి తీసుకోవాలి. మండలిల నిర్వాహకులు, ప్రతినిధులు, ప్రధాన సభ్యులు వివరాలను పోలీసు స్టేషన్‌లో అందించాలి. విగ్రహాల పర్యవేక్షణ కోసం పట్టణాన్ని సెక్టార్లుగా విభజించి బందోబస్తు చేపడతాం. పర్వదిన వేడుకలు ప్రశాంత వాతవరణంలో జరిపేందుకు అన్ని వర్గాల ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలి.

సూక్తి

మనిషి
ఔన్నత్యానికి
కొలబద్ద మేధస్సు
కాదు హృదయం
- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతనమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.

Mensa
The High IQ Society



తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.

'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్



ఇద్దరు మేధావుల మాటలు..

మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!

చెప్పగలరా?


ఊరిలో ఉన్నా
కానీ గురిలో లేను

మేడలో ఉన్నా
కానీ మేనులో లేను

రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?





జవాబులు

చెప్పగలరా? : ఉడత

జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత 3. శిబిరం 4. వాకిలి


జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT 3.RIDE 4.LIKE

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....

దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ చైర్మన్.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచారకర్తగా మిల్కాను నియమించింది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

ఛత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో ఛత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వాలా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రొయేషియాకు చెందిన రెండో సీడ్ జురెకిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకున్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్



శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హార్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెవ్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకున్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

